


# విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 27-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 345 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రపంచ స్థాయి గైడ్స్ శిబిరానికి వర్ష

### కౌలాలంపూర్ పయనం



కవాడిగూడ: కౌలాలంపూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ గైడ్స్ శిబిరంలో పాల్గొనేందుకు కర్రె వర్ష నగరం నుంచి బయలు దేరారు.

దోమలగూడలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయంలో అధికారులు ఆమెకు అభినందనలు తెలిపి వీడ్కోలు పలికారు. ఈ నెల 25 నుంచి ఐదు రోజులు మలేసియా దేశంలో కౌలాలంపూర్‌లో 101వ వార్షిక గాల్స్ గైడ్స్ ఇంటర్నేషనల్ శిబిరం జరుగనుంది.

మనదేశం నుంచి ముగ్గురు శిబిరానికి ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లా, లింగంపేట మండలం, అయిలాపూర్ గ్రామానికి చెందిన కిష్టాగౌడ్ కుమార్తె కర్రె వర్షతో పాటు బెంగళూరుకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండటం విశేషం. లింగంపేట జిల్లా పరిషత్ హైస్కూలులో చదువుతున్న వర్ష ఏడో తరగతి నుంచి గైడ్స్ శిక్షణ తీసుకుంటున్నారు.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్, తెలంగాణ పదాధికారులు పరమేశ్వర్, లక్ష్మీనారాయణ, జాన్ సామ్యుల్, భగవంతరావు, రాజగోపాల్, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

### ఆకలి, అవిద్య, అసమానతలు తొలిగినప్పుడే

## దేశ పురోగతి

- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధికి కృషిచేయాలి
- తెలుగుభాషను పరిరక్షించండి
- చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరగాలి
- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

అమరావతి: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలహించుకోకుండా కలిసి మెలిసి పనిచేయాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. తెలుగు భాషను





పరిరక్షించాలని ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నిర్వహించిన పౌర సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని తరువాయి 2లో

## 60 కోట్లతో అనకాపల్లి జోన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి అనకాపల్లి జోన్ కు రూ.60 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు మంజూరు చేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అనకాపల్లి జోనల్ కమిషనర్ ఛాంబర్‌లో శనివారం ఆయన పత్రికా సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.30 కోట్ల పనులు పూర్తి కాగా మరో రూ.30 కోట్ల పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నట్లు వివరించారు. త్రాగునీరు, రోడ్లు కాలువలు, మరుగుదొడ్లు, పారిశుధ్యం పనులను నిర్వహించినట్లు వెల్లడించారు. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రయోజనం చేకూరేటట్లు పేర్కొన్నారు. గతంలో 5 ఎమ్ఎల్‌డి ల నీరు సరపరా జరిగేదని ప్రస్తుతం 10 ఎమ్ఎల్‌డి ల నీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. నగర సుందరీకరణకు సెంట్రల్ మీడియన్ అభివృది, రహదారి విస్తరణ ద్వారా విశాఖ నగర అభివృద్ధి తరహాలో అనకాపల్లిని తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. పూడిమడక రోడ్ లో ఒక కోటి రూపాయలతో డ్రెయిన్, అవుట్‌లెట్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. పరిశుభ్ర నగరంగా రూపొందించడానికి ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, కంపేక్టర్ వాహనం, కంపేక్షర్ బిన్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నగర ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పత్రికా తరువాయి 2లో

## ఆ ప్రచారం అవాస్తవం

- జగన్‌ను కలుపుకునే ఆలోచన లేదు
- పొత్తుల గురించి అగ్రనాయకత్వం ఆలోచిస్తుంది
- భాజపా నేత పురందేశ్వరి

కాకినాడ: భాజపా, వైకాపా కలవబోతున్నాయంటూ వస్తున్న ప్రచారం పూర్తి అవాస్తవమని భాజపా నేత పురందేశ్వరి తెలిపారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ తెలుగుదేశంతో కలిసే ఉన్నామని పేర్కొన్నారు.

అదే పొత్తు కొనసాగుతుందని స్పష్టంచేశారు. పొత్తుల గురించి దిల్లీలోని అగ్ర నాయకత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం జగన్‌ను కలుపుకొనే ఎలాంటి ఆలోచనా భాజపాకు లేదని వెల్లడించారు. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాకినాడ వచ్చిన ఆమె జగన్, భాజపా పొత్తు గురించి విలేకర్లతో మాట్లాడారు.



## గుర్మీత్‌కు 'జడ్' కేటగిరి భద్రత రద్దు..

- హరియాణాలో విధ్వంసం
- పెచ్చుమీరుతున్న అల్లర్లు
- మృతుల సంఖ్య 31
- క్షతగాత్రులు 300కి పైమాటే
- పంచకులలో 144 సెక్షన్
- డీసీపీ అశోక్‌కుమార్ సస్పెన్షన్



చండీగఢ్: అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌధా గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను న్యాయస్థానం దోషిగా తేల్చడంతో ఆయన అనుచరులు పంజాబ్, హరియాణాల్లో విధ్వంసం సృష్టిస్తున్నారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని పంచకుల ప్రాంతంలో 144 సెక్షన్ విధిస్తున్నట్లు డీసీపీ అశోక్‌కుమార్ ప్రకటించారు. అయితే ఈ నిబంధన విషయంలో ఆయన స్పష్టత ఇవ్వకపోవడంతో అల్లర్లు ఇంకా పెచ్చుమీరాయి. 144 సెక్షన్ విధించినపుడు.. ఎవరైనా ఆయుధాలతో సంచరించినా, నలుగురైదుగురు ఒకే చోట గుమిగూడినా చర్యలు తీసుకుంటారు. ఆయుధాలతో కనిపిస్తే మాత్రమే చర్యలు తీసుకుంటామని డీసీపీ చేసిన ప్రకటన వల్లే హింస పేట్రేగిందని భావించిన హర్యానా పోలీసు శాఖ అశోక్‌కుమార్‌ను సస్పెండ్ చేసింది.

డేరా బాబాను కోర్టు దోషిగా తేల్చిన నేపథ్యంలో ఆయన అనుచరులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఇది విధ్వంసకరంగా మారింది. బాబా అనుచరులు పెట్రోల్, డీజిల్ బాంబులతో తరువాయి 2లో



### రాష్ట్రానికి

## రూ.500 కోట్లు ఇస్తా

### సీఎంకు మోదీ హామీ



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిహార్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. రూ.500 కోట్లు తరువాయి 2లో





## అనకాపల్లి జోన్ అభివృద్ధికి జివియంసి సహకారం సంతృప్తికరం

### అనకాపల్లి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ



విశాఖపట్నం: అనకాపల్లి నగర అభివృద్ధికి జివియంసి కమిషనర్ సహకారం సంతృప్తి కరం, అభినందనీయమని శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. అనకాపల్లి జోన్ 24వ వార్డు అరుంధతీ నగర్, యస్.సి కాలనీలో రూ.11.40 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోన్ అభివృద్ధికి జివియంసి రూ.60 కోట్లను మంజూరు చేసి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇప్పటికే రూ.30 కోట్లు పనులు పూర్తవ్వగా, మిగిలిన రూ.30 కోట్ల పనులు వివిధ దశలలో ఉన్నట్లు వివరించారు. రోడ్లు, డ్రెయిన్లు, సులాభ్ కాంప్లెక్సులు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాలులతో బాటు నగర సుందరీకరణకు చర్యలు తీసుకొంటున్నట్లు తరువాయి 2లో

### టేకిట్-ఈజీ



రోజమ్మ ప్రచారాన్ని తిప్పికొట్టకపోతే మరీ రెచ్చిపోతారేమో ఆలోచించాలి!!

## గీతం విద్యార్థులకు వినూత్న శిక్షణ

### కార్పొరేట్ తరహాలో ఔట్ బౌండ్ కార్యక్రమం

గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఔట్‌బౌండ్ పేరిట కార్పొరేట్ కంపెనీల ద్వారా వినూత్న శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మేనేజ్‌మెంట్ వంటి వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులను నిపుణతను పెంచడానికి, ఒత్తిడిలను తట్టుకోవడానికి, టీమ్ వర్క్‌గా విజయాలు సాధించడానికి అవసరమైన అంశాలను ఔట్ బౌండ్ కార్యక్రమంలో అందించారు. విద్యార్థులను నగరానికి దూరంగా ప్రకృతి మధ్యలో ఉంచి ఈ శిక్షణను అందించారు.

దీనికి సంబంధించిన విద్యార్థి బృందాలు గత నెల రోజులుగా ఈ కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా మాట్లాడుతూ 1940 వ సంవత్సరంలో డాక్టర్ కుర్ట్‌హాన్ అనే తత్వవేత్త మేనేజ్‌మెంట్ నిపుణతను పెంచడానికి ప్రయోగాత్మకంగా కార్పొరేట్ నిపుణులకు ఔట్ బౌండ్ శిక్షణను సూచించారని తెలిపారు. దీనివల్ల నగరంలో తరువాయి 2లో



# మథర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

– సారా శేఖర్



పిఠాపురం : మహా మాత మథర్ థెరిస్సా 107వ జన్మదినోత్సవం సంధర్భంగా ఎటుజెడ్ వాటంటర్స్ సారా శేఖర్ ఆధ్వర్యంలో చక్కా శ్రీరామమూర్తి & సన్స్ పెట్రోల్ బంక్ ఆవరణలో ఉన్న మథర్ థెరిస్సా విగ్రహానికి రాజీవ్ గాంధీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు టి.రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డా॥ విజయ శేఖర్ సహకారంతో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. మానవ సేవకు మరణమే లేదని, మథర్ థెరిస్సా మళ్లీ జన్మించాలి అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ మథర్ థెరిస్సా ఇగోస్లోబియా (అల్జేనియా) అనే దేశంలో పుట్టి ముఖ్యంగా మన భారతదేశానికే తన జీవితం పేద ప్రజల కోసం అంకితం చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేణుం శ్రీనివాసరావు, పిండి శ్రీనివాస్, రావుల అయ్యన, రేలంగి సుధాకర్, పిఈటి సాల్మన్‌రాజు, ఓబియస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మృతి

లక్కవరపుకోట: మండల పరిధిలోని శనివారం మరలా పిడుగులు పడ్డాయి. దీనితో ఇరువురు మృతి చెందారు. మండలంలోని ఖాసా పేట గ్రామంలో గురువారం వర్షంతోపాటు పిడుగులుపడి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మరువక ముందే మరలా పిడుగులు పడడంతో మరో ఇద్దరు మృతి చెందడంతో నిన్నటి వరకు వర్షం కురవాలని కోరుకున్న ప్రజలు వర్షంతోపాటు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో నని హడలెత్తిపోతున్నారు. ఇక్కడ ఆలస్యంగా వర్షాలు కురవడంతో ఖరీఫ్ పనులు పూర్తి చేయాలని ప్రజలు, రైతులు ముమ్మర వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే శనివారం రైతులు పొలం పనులు చేస్తుండగా వర్షం కురిసింది. ఖాసా పేట గ్రామంలో బాడితబోని ఎర్నాయుడు (48), కూర్మవరం గ్రామంలో కెల్ల దాలెమ్మ (55) వర్షంతో పిడుగులు పడడంతో వారు అక్కడికక్కడే మరణించారు. వీరిరువురు వెనుకబడిన కులానికి చెందిన పేదవారు ఈ విధంగా వరుస మరణాలతో రైతులు, కూలీలు వ్యవసాయ పనులు అంటేనే భయపడుతున్నారు. సంఘటనా స్థలానికి స్థానిక తహశీల్దారు రాములమ్మ, ఎస్.ఐ. శ్రీనివాసరావు చేరుకుని సంఘటనపై తదుపరి చర్యలు చేపట్టారు.

# మానసిక బధిరులకు విద్యనందించడం దేవుడిచ్చిన వరం

– జెడ్పి చైర్‌పెర్శన్

కొత్తవలస: గ్రామీణ ప్రాంతంలో చెవిటి, మూగ, మానసిక బధిరులకు విద్యనందించడం ద్వారా సేవలందించడం దేవుడిచ్చిన వరమని జిల్లా జడ్పీ చైర్‌పర్శన్ శోభా స్వాతిరాణి అన్నారు. స్థానిక చైతన్య బధిరుల మానసిక వికాలాంగుల పాఠశాలను ఆమె శనివారం సందర్శించారు. విశ్రాంతి ఉపాధ్యాయలు బొబ్బిలి అప్పారావు తల్లి శశిరేఖమ్మ వర్థంతి సందర్భంగా పాఠశాలకు పరుపులు పంపిణీ చేసి, అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న చైర్‌పర్శన్ మానసిక విద్యార్థులను చూసి చలించిపోయారు. ఇటు వంటి విద్యార్థులకు హస్టల్ వసతి కల్పించి, విద్యనందిస్తూ సేవలందిస్తున్న స్కూల్ డైరక్టర్ బోజంకి సన్యాసిరావుని ఆమె అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పిల్లలు కోరిన క్రికెట్ కిట్, బట్టలు, పుస్తకాలు, క్రీడాసామగ్రిని 10 రోజులలో అందిస్తామని అన్నారు. ఇంకా ఈ పాఠశాలకు ఏమి అవసరమో తెలియజేస్తే వాటిని సమకూర్చడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇంతమంది సిబ్బంది పని చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఆమె కొంతసేపు మూగ విద్యార్థులతో క్యారెమ్స్ ఆడారు. అనంతరం ఆమె పిల్లలతో సహపంక్తి భోజనం చేశారు. ఇలా పిల్లలతో గడపడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి అప్పారావు పిల్లలకు ఐరన్ మంచాలను అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా సంత మార్కెట్ ఎస్సీ కాలనీవాసులు రోడ్డు సమస్య, రాంజీనగర్ మంచినీటి సమస్యను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె స్పందించి తక్షణం బోరు మంజూరు చేస్తానని, రోడ్డును ఎన్‌ఆర్‌జిఎస్‌లో చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు బి.శంకరరావు, విశ్రాంతి ఉద్యోగులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రన్న భీమా తక్షణ సాయం అందజేత

వేపాడ: మండలంలోని వీలుపర్తి శివారు పెద దుంగాడ గ్రామంలో చంద్రన్న భీమా సభ్యుడు వరపుల సూర్యనారాయణ (54) అనారోగ్య కారణంగా మృతి చెందడంతో చంద్రన్న భీమాలో తక్షణ సాయం అందించారు. గిరిజన నేత కొప్పల అప్పారావు చేతుల మీదుగా మృతుడి భార్య లక్ష్మికి రూ.5 వేలు తక్షణ సాయంగా నగదును అందచేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు కొప్పల అప్పారావు మాట్లాడుతూ, చంద్రన్న భీమా నగరు సాయాన్ని రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమామిత్ర వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాలు పెట్టుకోనుటకు దరఖాస్తులు ఆహ్వానం

విజయనగరం: ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం కామన్ సర్వీస్ సెంటర్స్ 2.0 ప్రాజెక్టులో భాగంగా మీ సేవ కేంద్రాలు లేని గ్రామ పంచాయితీలలో మీ సేవ కేంద్రం పెట్టుకొనుటకు ధరఖాస్తులు ఆహ్వానించచున్నామని, అర్హత మరియు ఆసక్తి గల యువతీ యువకులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింటి కలక్టర్ శ్రీకేష్ లత్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవ కేంద్రం పెట్టుకోనుటకు ధరఖాస్తుదారులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, సదరు గ్రామ పంచాయితీ నివాసి అయి ఉండాలని, కంప్యూటర్ పరిజ్ఞానం మరియు సర్టిఫికెట్ కలిగి వుండాలని, జిల్లా యాజమాన్యం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత అయి ఉండాలని తెలిపారు. ఖాళీగా ఉన్న గ్రామ పంచాయితీలో మీ సేవ కేంద్రం పెట్టుటకు ఎక్కడ అవకాశం కలదు అనే సమాచారం జిల్లా వెబ్ సైట్‌లో పొందుపరచడం జరిగిందని జె.సి. తెలిపారు.

# 30న జివియంసి గాంధీ విగ్రహం వద్ద సమ్మె శంఖారావ సభ

## సెప్టెంబర్ 15 నుండి నిరవధిక సమ్మె

విశాఖపట్నం : విశాఖలో తేది 30న గాంధీ విగ్రహం వద్ద పారిశుధ్యకార్మికులు సభ నిర్వహించాలని ఎ.పి.మున్సిపల్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఆ సభలో సెప్టెంబర్ 15 నుండి రాష్ట్రంలోని 110 మున్సిపల్, కార్పొరేషన్ ఉద్యోగ పారిశుధ్య కార్మికులు 279జీఓను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అందుకు నిరవధిక సమ్మె చేయాలని విజయవాడలో జరిగిన బహిరంగ సభలో జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. విశాఖలో 30న జరిగే సభలో సమ్మె శంఖారావం ప్రకటన చేయటం జరుగుతుంది. రాష్ట్రంలోని కార్మికులు అనేక పోరాటాలు చేసి రూ.1,100/- జీతం నుండి నేడు రూ.11,000/-లు ఇఎస్ఐ, పిఎఫ్ శెలవులు మరియు ఉద్యోగ భద్రత మొ॥ అనేక హక్కులు సాధించుకున్నారు అని జివియంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అధ్యక్షులు జి.సుబ్బారావు గారు అన్నారు.

రాష్ట్ర టి.డి.పి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కార్మికులు సాధించుకున్న హక్కులు కాలరాసి బడా కాంట్రాక్టర్ల పొట్టలు నింపేందుకు ఈ జీఓ తేవడం జరిగింది. జీఓ 279ను రద్దు చేయాలని కార్మికులు నేటికి 16 నెలలుగా అనేక పోరాటాలు చేస్తున్నారు. అమరావతిలో జెఎసి తో రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారు 279 జీఓ రద్దు చేయడం జరగదని చెప్పారు. అందువలనే సమ్మె అనివార్యం అయ్యింది. 279జీఓ అమలు అయితే ప్రజలపై కూడా భారం పడనున్నది అని అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, ఎమ్.ఈశ్వరరావు, పి.అప్పలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జాయింట్ యాక్షన్ కమిటీలో ఎఐటియుసి భాగస్వామి. కాని "జివియంసిలో ఆనంద్ విచ్ఛిన్నకారి". ప్యాకేజీలు ద్వారాను, కార్మిక ఉద్యోగాలను మభ్యపెట్టి మోసపూరితంగా కోట్లాది రూపాయిలు సంపాదించటం ఇతని నైజం. అందుకు సమ్మె నోటీసులు ఇచ్చినట్టు పేపర్‌లో ప్రకటన చేయడం తప్ప ఈయన చరిత్రలో ఏనాడు కూడా ఏ సమ్మెలో పాల్గొనలేదు. తన స్వార్థం కోసం సమ్మె విచ్ఛినం చేయడమే ఇతని నైజం. చివరికి విజయవాడలో 279 జీఓ ను రద్దు చేయాలని జెఎసి జరిపిన మహాబహిరంగ సభలో పాల్గొనలేదు. ఇది ఈయన నిజస్వరూపం.

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్రానికి రూ.500 కోట్లు ఇస్తా

తక్షణ సహాయం ప్రకటించారు. ఈ బీభత్సంలో మరణించినవారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని పేర్కొన్నారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాన్ని పంపిస్తామని తెలిపారు. పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అత్యవసరంగా సిబ్బందిని పంపించాలని బీమా కంపెనీలను కోరారు. రైతులకు సహాయం సాధ్యమైనంత త్వరగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏరియల్ సర్వేలో మోదీతో పాటు బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా పాల్గొన్నారు. సర్వే అనంతరం బిహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్ మోదీ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో మోదీ, నితీశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే తక్షణ సహాయంపై మోదీ నిర్ణయం తీసుకున్నారు. వాయు సేనకు చెందిన చునాపూర్ విమానాశ్రయంలో ఈ సమావేశం జరిగింది. మోదీ ఇక్కడి నుంచి తిరిగి న్యూఢిల్లీ వెళ్ళారు.

# ఆకలి, అవిద్య, అసమానతలు తొలిగినప్పుడే దేశ పురోగతి

మాట్లాడారు. రాజ్యాంగబద్ధ పదవిని అలంకరించిన తర్వాత అడుగుపెట్టిన తనకు అపూర్వ స్వాగతం లభించడం తనకు సంతోషంగా ఉందన్నారు.

రిటైర్డ్.. ఐయామ్ నాట్ టైర్డ్

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తాను ఆ పదవి స్థాయిని పెంచేందుకు కృషి చేస్తానని వెంకయ్యనాయుడు అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లు పూర్తయ్యిందన్నారు. నేను రాజకీయాల నుంచి రిటైర్ అయినప్పటికీ ఐయామ్ నాట్ రిటైర్డ్ అంటూ తన వాగ్ధాటిని మరోసారి చాటారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరగాలని సూచించారు. ప్రతిపక్షాలకు కూడా మాట్లాడేందుకు అవకాశమివ్వాలని, అదే విధంగా ప్రతిపక్షాలు సైతం అర్థవంతమైన చర్చలకు ముందుకు రావాలని సూచించారు.

ఆకలి, అవిద్య, అసమానతలు తొలిగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అన్నారు. ప్రధాని, సీఎం, మంత్రి నీతిమంతంగా ఉన్నంత మాత్రన అవినీతి లేనట్లు కాదని, కిందిస్థాయిలో కూడా పరిస్థితి మారాలన్నారు. నేటికీ కులం పేరుతోనూ, మతం పేరుతోనూ వివక్ష చూపడం సరికాదన్నారు.

తెలుగు భాషను రక్షించాలి ..

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలిద్దరూ కలిసే ఉండాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మనసు విప్పి మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. తెలుగులోనే మాట్లాడుకోవాలని, తెలుగుభాషను రక్షించుకోవాలని ఇరు రాష్ట్రాలకు సూచించారు. తెలుగును పరిపాలనా భాషగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు.

ఘన సన్మానం..

అంతకుముందు వెంకయ్యనాయుడికి ఘన సన్మానం జరిగింది. గవర్నర్, సీఎం పూలమాలతో వెంకయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా అభినందన సన్మాన పత్రికను, వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను ముఖ్యమంత్రి అందజేశారు. సభాపతి కోడెల శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు పండితులు వెంకయ్యకు వేద ఆశీర్వచనం అందించారు.

**సేవాభావం కలిగిన వ్యక్తి వెంకయ్యనాయుడు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్వరాష్ట్రానికి విచ్చేసిన వెంకయ్యనాయుడుకు విజయవాడలోని గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. గవర్నర్ నరసింహన్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వాగత ర్యాలీ ప్రారంభమైంది. ప్రత్యేక వాహనంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

సమయపాలన.. సేవా భావం

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగులో ఏ విధంగా మాట్లడతారో హిందీలోనూ, ఆంగ్లంలోనూ అదే స్థాయిలో అనర్గళంగా మాట్లాడగల వ్యక్తి అని కొనియాడారు. ఎప్పుడూ సమయపాలన పాటించేవారని చెప్పారు. స్వర్ణభారతి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తికి అమరావతిలో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి వెంకయ్య అని కొనియాడారు.

# గుర్మీత్‌కు 'జడ్' కేటగిరి భద్రత రద్దు..

భద్రతాసిబ్బందిపై విరుచుకుపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలో ఇప్పటి వరకు 31 మంది చనిపోగా, మరో 300 మందికి గాయాలైనట్లు తెలిసింది.

అత్యాచారం కేసులో దోషిగా తేలిన వివాదాస్పద డేరా బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను రోహ్‌తక్ జైలుకు తరలించడంతో ఆయనకు ఇంతవరకూ ఉన్న 'జడ్' కేటగిరి భద్రత రద్దయింది. ఈ విషయాన్ని హర్యానా చీఫ్ సెక్రటరీ దీపేందర్ సింగ్ శనివారం మీడియాకు తెలిపారు. జైలులో గుర్మీత్‌కు ప్రత్యేక సెల్, మినరల్ బాటిల్, ఒక అసిస్టెంట్ ఇవ్వనున్నారంటూ మీడియాలో వినిపిస్తున్న కథనాలను ఆయన కొట్టిపారేశారు. ఆయనను ఉంచినది జైలులో కానీ అతిథిగృహంలో కాదని తెలిపారు. సాధారణ ఖైదీలతో కలిసే గుర్జీత్ జైలులో గడపాల్సి ఉంటుందని, ఖైదీలకు ఇచ్చే ఆహారాన్ని ఆయనకు కూడా అందజేస్తారని చెప్పారు. ఆయనకు ఇంతవరకూ ఉన్న 'జడ్' కేటగిరి భద్రత ఆటోమాటిక్‌గానే రద్దవుతుందన్నారు. ఎలాంటి వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చే ప్రసక్తే లేదని, భద్రతా కారణాల రీత్యానే ఆయనను హెలికాప్టర్‌లో తీసుకువెళ్లడం జరిగిందని దీపేందర్ సింగ్ తెలిపారు.

# అనకాపల్లి జోన్ అభివృద్ధికి జివియంసి సహకారం సంతృప్తికరం

పేర్కొన్నారు. తొలుత జోనల్ ఆఫీసు పరిసరాలను మురికి కోపం నుండి అందాల పార్కుగా తీర్చిదిద్దడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జివియంసి అధికారులు, సిబ్బందిని అభినందించారు. అనంతరం సెగ్రిగేషన్ ఎట్ సోర్స్‌లో చెత్త విభజనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 5వ జోన్‌లోని సిటీ పబ్లిక్ స్కూల్ వద్ద ఆర్.సి.సి శ్లాబ్ కల్వర్టును ఇరిగేషన్ కెనాల్ పై నిర్మాణానికి రూ.50.64 లక్షల అంచనా వ్యయంతో రూపొందించిన దానిని శంకుస్థాపన గావించారు.

అనంతరం అనకాపల్లి జోన్‌లో విలీనగ్రామం వల్లూరు యస్.సి కాలనీలో రూ.18.95 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును కమిషనర్ హరినారాయణన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు కమ్యూనిటీ హాళ్ళను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛ విశాఖలో భాగంగా అనకాపల్లి వాసులు స్వచ్ఛతకు ప్రాధాన్యతనివ్వాలని, తడి-పొడి చెత్తల సేకరణ నిర్వహించి కార్మికులకు అందజేయాలని కోరారు.

రహదారి అభివృద్ధి, ఆర్.ఓ ప్లాంట్ అవసరమని విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తానని పేర్కొన్నారు.

పర్యటనలో శాసనసభ్యులు పీలాగోవింద సత్యనారాయణ, జోనల్ కమిషనర్ షేక్ సుబానీ, యస్.ఇ శివప్రసాదరాజు, ఇ.ఇ ఉదయ్‌కుమార్, ఏసిపి బి.సత్యనారాయణ, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 60 కోట్లతో అనకాపల్లి జోన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు

సమావేశంలో శాసనసభ్యులు పీలాగోవిందసత్యనారాయణ, జోనల్ కమీషనర్ షేక్ సుబానీ, యస్.ఇ శివప్రసాదరాజు, ఇ.ఇ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థులకు వినూత్న శిక్షణ

నివశించే యువతీ, యువకులు ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోర్సులు అభ్యసించే వారికి ప్రకృతి మధ్య ఉంటూ పాఠాలు నేర్చుకోవడం, తమ శక్తి, యుక్తులను ప్రదర్శించడానికి వేదిక ఏర్పరచటం జరుగుతుందన్నారు. ఈ విధానం మంచి ఫలితాలను ఇవ్వడంతో ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలోనూ ఔట్ బౌండ్ శిక్షణను కార్పొరేట్ కంపెనీలు తప్పనిసరి చేశాయని వెల్లడించారు. ఆగస్టు 27వ తేది వరకు ఆరు విద్యార్థి బృందాలతో ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి వివిధ కార్పొరేట్ సంస్థలలో, బ్యాంకులలో ఉద్యోగాలు సాధిస్తున్న యువతీ, యువకులకు ఈ శిక్షణ ఉపయోగపడుతోందని వెల్లడించారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిబిఎమ్ విద్యార్థులకు ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశామన్నారు. ఈ తరహా శిక్షణ ద్వారా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెరగడంతో పాటు లక్ష్య సాధనపై ఏ విధంగా దృష్టి కేంద్రీకరించాలనేది అనుభవ పూర్వకంగా తెలుస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ విధమైన శిక్షణా కార్యక్రమాలు కార్పొరేట్ రంగంలో ప్రాచుర్యం పొందాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గీతం విశ్వవిద్యాలయంలో మాత్రమే ఈ తరహా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమకు శిక్షణ ఎన్నో పాఠాలను నేర్పిందని ముఖ్యంగా కార్పొరేట్ రంగంలో టీమ్ వర్క్ ఎలా ఫలితాలిస్తుంది, ఒత్తిడులను తట్టుకోవడానికి గల వివిధ మార్గాలను, ఏకాగ్రతను పెంచుకునే పద్ధతులను, సమస్యలను ఎదురైనప్పుడు వాటి నుంచి దూరంగా పారిపోకుండా పోరాడి ఏవిధంగా పరిష్కరించుకోవాలి అనేది అవగతం అయిందన్నారు. ఔట్‌బాండ్ శిక్షణలో పాల్గొనడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# విశాఖ విచ్చేసిన ప్రపంచ మత గురువు, శాంతిదూత

## డాక్టర్ సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్



విశాఖపట్నం : ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు, శాంతి దూత, డాక్టర్ సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్ విశాఖ నగరానికి విచ్చేశారు. ప్రపంచ పర్యటనలో బాగంగా కొలొంబో నుంచి విశాఖ చేరుకున్న ఆయన 5రోజుల పాటు ఎండాడలో బొహ్రా మత ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న ముస్తఫా కాలనీలో ఉంటారని ఎస్.కె.ముస్థఫా జోహార్, ఎం.అబ్జీర్ మద్రాస్ వాలా, ఎం.జాఫర్ మసాలియా, అఖిల్ రాజాలు తెలియజేశారు. విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బుల్లెట్ వాహన సరళీకృత ప్రత్యేక ర్యాలీతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడనుంచి ఎండాడ వరకు భారీ ర్యాలీ సాగింది. అక్కడ వేలాది మంది భక్తులు డాక్టర్. సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్‌ను దర్శించి భక్తి పారవశ్యానికి లోనయ్యారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఆయన చూపు కోసం పరవశించిపోయారు. ఈ సందర్భంగా ఎస్.కె.ముస్థఫా జోహార్, ఎం.అబ్జీర్ మద్రాస్ వాలా, ఎం.జాఫర్ మసాలియా, అఖిల్ రాజాలు మాట్లాడుతూ సైఫుద్దీన్ విశాఖ పర్యటన చారిత్రాత్మకమైందని అన్నారు. అక్కడ అద్భుతంగా నిర్మించిన మసీదులో ఆధ్యాత్మిక వేడుకలు జరుగుతాయని తెలిపారు. సర్వమత సమానత్వం, సామాజిక సేవా కార్యక్రమాలు, ఇస్లామిక్ సాంప్రదాయాలపై ఆయన ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. దావూదీ బొహ్రా మత ప్రజల వివాహాలు, ఇతర శుభకార్యాలను ఆయన పర్యవేక్షిస్తారని, నగర ప్రముఖులతో సమావేశమవుతారని తెలియజేశారు. ముఖ్యంగా మానవసేవ, దారిద్ర్య నిర్మూలన, ప్రకృతి ఆరాధన, ఆహార భద్రత, మంచితనానికి అవార్డులు, గుర్తింపు వంటివాటిపై ఆయన పర్యటనలో ప్రధానంగా ఉంటాయని చెప్పారు. దావూదీ బొహ్రా మత ప్రజలు ప్రజాసేవలోను, వ్యాపారం, పారిశ్రామిక రంగం, ఇతర రంగాల్లో ఔత్సాహిక నిపుణులుగా ఉన్నారని, వారంతా ఇస్లామిక్ సాంప్రదాయాలు, సూత్రాలకు నిబద్ధులై ఉన్నట్లు చెప్పారు. వారి వేషధారణ, జీవనశైలి, ఆధునిక ఇస్లామిక్ సాంప్రదాయాలకు అనుగుణంగా ఉంటూ, సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారని చెప్పారు.

**డా॥. సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్**

ఆధ్యాత్మిక మత గురువు, ప్రముఖ ఆరాధ్యనీయులు, గౌరవనీయులైన డా॥. సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్ ప్రపంచంలోని లక్షలాది దావూదీ బొహ్రా మత ప్రజలకు ఆరాధ్య దైవం, నాయకుడు. ప్రముఖ విద్యా వేత్తగాను, అందరికీ ఆత్మీయుడుగా ఎదిగిన నాయకుడు ఆయన. ప్రతిరోజు వేలాది మంది ఆయన దర్శనానికి వస్తారు. తమకు క్లిష్టమైన సమస్యలను చెప్పుకుని వాటి పరిష్కారాలను కోరుకుంటారు. ఆయన ఎప్పుడు ఎవరిని నిరాశపరచలేదు. అందరి సమస్యల పరిష్కార మార్గాలను చూపిస్తారు. డా॥. సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్‌ని శాంతి దూతగా ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజా సంఘాలు సముచితంగా గౌరవిస్తున్నాయి. ఆయన మత పెద్దగా ఉన్న దావూదీ బొహ్రా మత ప్రజలు.. ప్రజా సేవలోను, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, ఇతర రంగాలలో ఔత్సాహిక నిపుణులుగా ఉన్నారు. వీరంతా ఇస్లామిక్ సాంప్రదాయాలకు, సూత్రాలకు నిబద్ధులై ఉన్నారు. వీరి వేష దారణ, జీవన శైలి ఆధునిక ఇస్లామిక్ సాంప్రదాయాలకు అనుగుణంగా ఉంటూ.. తమ సిద్ధాంతాలకు అనుగుణంగా డా॥. సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్ తమ శిష్యులను, అనుచరులను కలవడానికి, ప్రపంచమంతా పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా కొలంబో నుంచి ఆగస్టు 25న శనివారం వస్తున్న డా॥. సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్‌ని ఆహ్వానించడానికి విశాఖనగరం సిద్ధంగా ఉంది. చారిత్రాత్మకమైన ఆయన పర్యటనను విజయవంతం చేయడానికి ఎండాడలో ఎక్కువగా నివాసం ఉన్న బొహ్రా మత ప్రజలు అక్కడ అద్భుతంగా నిర్మించిన మసీద్‌లో ఆధ్యాత్మిక వేడుకలు ఏర్పాటు చేశారు.

విశాఖలో ఉన్న సమయంలో డా॥. సయ్యద్‌నా ముఫద్దల్ సైఫుద్దీన్ అనుచరులతోను, శిష్యులతోను ఆయన విస్తృతంగా చర్చలు జరిపి అవసరమైన సూచనలు సలహాలు చేస్తారు. దావూదీ బొహ్రా మత ప్రజలకు సంబంధించిన వివాహాలు ఇతర శుభకార్యలను పర్యావేక్షిస్తారు. నగరంలోని ప్రముఖలతో ఆయన సమావేశం జరిపే అవకాశం ఉంది.

# ప్రజా పోరాటాలతోనే ప్రభుత్వ ఆస్థులను రక్షించుకోవాలి

**సేవ్ పబ్లిక్ సెక్టార్ బహిరంగ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరోసభ్యులు బివిరాఘవులు**

విశాఖపట్నం : విశాఖనగరంలోని ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేటికరణకు పూనుకుంది. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వకుండా రైల్వే స్టేషన్ కూడా ప్రైవేటీకరణకు చర్యలు చేపట్టంది. ఈ చర్యలకు నిరసనగా ఈ రోజు సిపిఐ(ఎం)పార్టీ భారీ బహిరంగ సభ విశాఖలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిర్వహించింది. దీనికి ముందుగా రైల్వే స్టేషన్ నుండి ర్యాలీ జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా సిపిఐ(ఎం)పొలిట్‌బ్యూరో సభ్యులు కా॥ బివి రాఘవులు గారు హాజరయ్యారు.

దీంట్లో ముఖ్య అతిథిగా పాల్గన్న రాఘవులు గారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ఏం పాపం చేసుకున్నాయి? దేశ సంపదను కొల్లగొట్టకుండా ప్రభుత్వరంగ సంస్థలే కాపాడుతున్నాయి.. విశాఖ ఒకప్పుడు చిన్న కుగ్రామం..నేడు మహానగరంగా మారింది. స్టీల్‌ప్లాంట్, ఓడరేవు (పోర్టు), భెల్, రైల్వే, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ లాంటి సంస్థల వల్లనే ఇది సాధ్యమైంది. నేడు ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసేందుకు నరేంద్రమోడీ, చంద్రబాబు ఏకమయ్యారు. ప్రజలపై ప్రేమతో కాదు..ప్రైవేట్ వ్యక్తులపై ప్రేమతోనే ఇదంతా చేస్తున్నారు. దేశంలో రైల్వేలను ప్రైవేటీకరించడానికి గానూ తొలుత రైల్వేస్టేషన్ల మీద దెబ్బకొట్టి పిపిపి అమలుకు సిద్ధం అయ్యారు..దేశంలో 42 రైల్వేస్టేషన్లపై వేటుకు రంగం సిద్ధం చేశారు..స్టేషన్ల ఆధునీకరణ పేర రైల్వేస్టేషన్ల చుట్టూ ఉన్న భూమలు, ఆస్థులను అమ్మేస్తారు.. విశాఖ, విజయవాడ, సికింద్రాబాద్‌ల్లో ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని ఉద్ఘాటించారు.

లక్షల కోట్లరూపాయల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలు, వాటి ఆస్థులను కారుచౌకగా కొట్టేసేందుకు అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీకి చెందిన అరవింద్ పనగారియా (నీతిఅయోగ్ వైస్‌ఛైర్మన్) నరేంద్ర మోడీకి అందజేసిన 'బ్లూ ప్రింట్' తయారు చేసిచ్చారన్నారు. పైకి తాను దేశభక్తుడినంటూ ప్రచారం చేసుకునే మోడీ ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసే వ్యూహపత్రాలతో దేశద్రోహానికి పాల్పడుతున్నారని రాఘవులు ఎద్దేవా చేశారు. దీన్ని ఇటీవలే సిఇఓల సమావేశంలో మోడీ ఆమోదించారని దశల వారీగా ప్రభుత్వ రంగాన్ని ఎలా అమ్మేయాలో, కొన్నింట్లో ఎలా వాటాలను ఉపసంహరించాలో, కొన్నింటినీ ఎలా మూసెయ్యాలో వ్యూహపత్రం ద్వారా మోడీ ముందుకెళ్లడానికి అంగీకారం తెలిపారన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ పురోభివృద్ధికి మరింత కృషి చేయాలి



గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో పేరు తేచ్చేవిధంగా, ఉక్కు పురోభివృద్ధికి సంస్థలోని అన్ని విభాగాలు మరింత కృషిచేయవలసిన అవసరం ఎంతైన ఉందని ఎం.ఎం.ఎస్ఎం. స్ట్రక్‌చరల్స్ జనరల్ మేనేజర్ కాళీ ప్రసాద్ తెలిపారు. శనివారం ఎం.ఎం.ఎస్.ఎం విభాగంలో 25ఏళ్ళ సర్వీస్ పూర్తి చేసుకున్న 30మంది ఉద్యోగులకు ఉక్కు యాజమాన్యం లాంగ్ సర్వీస్ అవార్డులను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఎం.ఎస్ఎం. స్ట్రక్‌చరల్స్ జనరల్ మేనేజర్ కాళీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఉక్కు ఉత్పత్తికి, ప్రగతికి, కృషి చేసిన ఉద్యోగులను ఆయన అభినందించారు. భవిష్యత్‌లో కూడా ఉక్కు పురోభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. అనంతరం అవార్డు గ్రహీతలకు సిల్వర్ కాయిన్, ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు వి.వి.రమణారావు, రవీంద్ర, పాల్, హెచ్.ఆర్ విభాగం అధికారులు శ్రీనివాసరావు, ఆర్.ఎన్.డి.ప్రసాద్ కార్మిక సంఘ నాయకులు దేముడు, డి.రమేష్, కె.ఆర్.కె.రాజు, జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# వీనుల విందుగా సింహగిరీశుని సహస్ర దీపాలంకరణ



సింహాచలం : సింహగిరీసుని సన్నిధిలో ఆస్థాన మండపంలో సహస్ర దీపాలంకరణ ఆర్జిత సేవ ఘనంగా జరిగింది .ఆలయంలో సహస్ర దీపాలంకరణ ఉత్సవం, వూంజల్ సేవ నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వరాహలక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వూయలపై ఉంచారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య శ్రీవారికి వూంజల్ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీవారి ఉత్సవ మూర్తుల చుట్టూ సహస్ర దీపాలు వెలిగించారు. అర్చకస్వాములు వేడుక నిర్వహించారు. అధిక సంఖ్యలో ముత్తదువులు పాల్గొన్నారని సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవికె ఆచార్యులు తెలిపారు. ప్రతి శనివారం సాయంత్రం సహస్రదీపాలంకరణ ఆర్జిత సేవ జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి కోడూరు రామ చంద్రమోహన్ తెలిపారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు 250 రూపాయల టిక్కెట్లు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రతి శనివారం సాయంత్రం ఐదుగంటల తరువాత దేవాలయ ఆస్థాన మండపంలో దీపాలంకరణ సేవ జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రతినెల స్వాతినక్షత్రం రోజున నృసింహ యజ్ఞం ఉంటుందని ఆయన తెలిపారు . ఈ యజ్ఞం చేయించుకునే భక్తులు 2500 రూపాయలు టిక్కెట్టు తీసుకోవాలని ఆయన తెలిపారు. స్వాతినక్షత్రం సింహాద్రినాధుని అవతార నక్షత్రమని ఆ రోజు ఉదయం 7.30 గంటల నుండి 9.30 గంటల వరకు యజ్ఞం నిర్వహిస్తామని ప్రధానార్చకు గొడవర్తి గోపాలకృష్ణ, శ్రీవాసాచార్యులు తెలిపార . యజ్ఞంలో ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని భక్తులంతా సద్వినియోగం చేసుకుని సింహాచలేశుని కరుణకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

- కెజిహెచ్ సూపరింటెండెంట్ డా॥ అర్జున్

విశాఖపట్నం : ఆరోగ్యమే మహా భాగ్యమని అందువలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కెజిహెచ్ సూపరింటెండెంట్ డా॥ అర్జున్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జోయ్ ఫౌండేషన్ ఫౌండర్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యంతో ఎటువంటి సమస్యలు ఎదురవ్వవని అంతేగాకుండా ధనం కూడా దుర్వినియోగం కాదని అన్నారు.



పేదలకు మందులు పంపిణీ చేస్తున్న డా॥ అర్జున్

ఈ సందర్భంగా కొంతమంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కప్ప రాడ-2 కంచరపాలెంలో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనుపమ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా॥ రాజేశ్వరరావు, జనరల్ ఫిజీషియన్ డా॥ కృష్ణారావు, ఐదవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సబ్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ, జెడ్‌సి రమణమూర్తి, సంస్థ సభ్యులు విజయ్, రమేష్, నూకరాజు, హరి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధి సంస్థల అభివృద్ధికై

# మౌలిక సదుపాయాల కల్పన పనితీరుపై సమీక్షా సమావేశం



విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం గిరిజనాభివృద్ధి సంస్థల అభివృద్ధిలో భాగంగా అర్బన్(ఆర్‌యుఆర్‌బిఎఎన్) మన రాష్ట్రంలో ఎంపిక చేసిన అరకు మండలానికి సంబంధించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత శాఖాధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. 14 కాంపొనెంట్లకు సంబంధించి సిసి రోడ్లు, పారిశుధ్యం, త్రాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, డిజిటలైజేషన్ తదితరుల మౌలిక సదుపాయాల కల్పన పనితీరుపై సమీక్షించారు. పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ జయప్రకాష్ నారాయణ్, ఆర్‌డబ్ల్యూఎస్ఇ మెహర్‌ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రమేష్, డిఇఓ నాగమణి, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు, అరకు ఎంపిడివో విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలేశుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరాహలక్ష్మి నరసింహస్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి నాగార్జున రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్య నిర్వాహణాధికారి ఆర్విఎస్ ప్రసాద్ పూలమాల వేసి ఆహ్వానం పలికారు. అర్చక స్వాములు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు కప్పస్థంబం ఆలింగనం చేసుకుని వేద నాదాల మధ్య బేడా ప్రదక్షణ చేసారు. స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు . ఆలయ పర్యవేక్షకులు రామకృష్ణ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.



**భీమిలిలో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు జరిగాయి. భీమిలి మండలం తాళ్ళవలస విలెజ్‌లో ఆరు వేల రూపాయ బిళ్ళలతో వినాయకునికి అలంకరించారు.**

## నేడు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల

# పూర్వ విద్యార్థుల కలయిక



భీమునిపట్నం : భీమిలిలో గల మున్సిపల్ ప్రాథమిక పాఠశాల 1990-1991 పూర్వ విద్యార్థుల కలయిక. ఈరోజు పాత ఉపాధ్యాయలను పిలిచి సన్మానం చేస్తామని, అనంతరం వారికి జ్ఞాపికలు బహుకరిస్తామని కన్వీనర్ వి.కొండబాబు తెలిపారు.

## వాడవాడలా

# గణేషుని ఉత్సవాలు



సబ్బవరం: మండలంలో అనేక గ్రామాల్లో గణేషుని ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో అనేక పురవీధుల్లో గణేషు ఉత్సవాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో మేజర్ పంచాయితీలో భాగమైన పెద నాయుడుపాలెం గ్రామం దరి కొత్త రోడ్డు దరి విజ్ఞాన్ స్కూల్ సమీపంలో కొత్త రోడ్డు యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం గణేష్ విగ్రహాన్ని నెలకొల్పారు. యూత్ సభ్యులు అత్యంత ఉత్సాహంగా గణేషునికి విశేష పూజలు జరిపారు. యూత్ కుర్రవాళ్ళు మాట్లాడుతూ గణేషుని నవరాత్రుల్లు విశేష పూజలు జరుగుతాయన్నారు. భక్తులందరూ ఈ పూజలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండాలని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తామన్నారు. గణేషుని పూజిస్తే ఎటువంటి విఘ్నాలైన తొలగిపోతాయని, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోనే ప్రభుత్వ ఆస్థులను రక్షించుకోవాలి

విశాఖపట్నం : ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేటికరణకు పూనుకుంది. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వకుండా రైల్వే స్టేషన్ కూడా ప్రైవేటీకరణకు చర్యలు చేపట్టంది. ఈ చర్యలకు నిరసనగా ఈ రోజు సిపిఐ(ఎం)పార్టీ భారీ బహిరంగ సభ విశాఖలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిర్వహించింది. దీనికి ముందుగా రైల్వే స్టేషన్ నుండి ర్యాలీ జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా సిపిఐ(ఎం)పొలిట్‌బ్యూరో సభ్యులు కా॥ బివి రాఘవులు హాజరయ్యారు.

## అడవివరంలో ఘనంగా


# వినాయక చవితి వేడుకలు



విశాఖపట్నం : అడవివరం గ్రామం, అయిల్‌మిల్లు ప్రాంతంలో శ్రీ గణేష్ యువజన సేవా సంఘం ఆద్వర్యంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 34 ఏళ్ళుగా ఇక్కడ వినాయక ఉత్సువలను ఘనంగా నిర్వహిస్తూవస్తున్నారు. ఈ నేపధ్యంలోనే ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరపగా పలువురు భక్తులు పాల్గొని స్వామిని సేవించి తరించారు. ఉత్సవకమిటీ అధ్యక్షులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు దంపతులు తొలి పూజల్లో పాల్గొన్నారు. కమిటీ ప్రతినిధులు అక్కిరెడ్డి శ్రీనివాసరావు, గంట్ల కిరణ్‌బాబు, గంట్ల సతీష్ సునీల్, మధు, సేనాపతి చిన్నారావు, కె.వి నరసింహం, అక్కిరెడ్డి మధు, శంఖు ప్రసాద్, చందు, నాగు, తమ్మయ్య తదితర్లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చింతామణి గణపతి దేవాలయంలో

# ఘనంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు



విశాఖపట్నం: రైల్వే న్యూ కాలనీ సుబ్బలక్ష్మినగర్‌లో వేంచేసివున్న శ్రీశ్రీశ్రీ చింతామణి గణపతి దేవాలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. చింతామణి స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకములు, అర్చనలు, సహస్ర దీపాలంకర సేవ ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంతవాసులు వందలాదిమంది విచ్చేసి గణపతిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థములు, చెక్కరపొంగలి, ఉండ్రాళ్ళు వితరణ చేశారు. చింతామణి గణపతికి నిర్వహించి అలంకారము ప్రత్యేకతను సంతరించుకుంది.



**తగరపువలసలో సుమారు ఏభై అడుగుల వినాయకుని విగ్రహము చూపరులను కనువిందు చేశాయి**

## 1 నుంచి

# శ్రీ గౌరీ గ్రంథాలయాలం

## 74వ వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి : ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం 74వ వార్షికోత్సవ వేడుకలు సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో జరగనున్నాయని గ్రంథాలయ అధ్యక్ష కార్యదర్శులు మళ్ల సత్య నారాయణ, కాండ్రేగుల వెంకటరమణ, వేడుకల సమన్వయకర్త మళ్ల బాపునాయుడు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వ్యవస్థాపకుడు పొలమరశెట్టి అప్పారావు, పైడితల్లమ్మ ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో సెప్టెంబర్ 1న జూనియర్స్ విభాగంలో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు 'స్వదేశీ ఉత్పత్తులు వినియోగం సమర్థనీయమా ! కాదా ? అంశంపై సీనియర్స్ విభాగంలో 9, 10 తరగతుల విద్యార్థులకు 'భారతీయ సంస్కృతి-పెరుగుతున్న వృద్ధాశ్రమాలు' అంశంపై డిబేట్ (వక్తృత్వపు), 2న రౌండ్ల పద్ధతిలో క్విజ్ పోటీలు పోటీలు జరగనున్నాయి.పోటీల్లో పాల్గొనదలచిన వారు ఎటువంటి ప్రవేశ రుసుం చెల్లించనక్కరలేదని, ముందుగా పేర్లను గ్రంథాలయం లైబ్రేరియేన్ వద్ద నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అదే విధంగా 3న ఉదయం 10 గంటలకు గ్రీన్ క్లబ్ సహకారంతో గ్రంథాలయం దగ్గర మొక్కలు పంపిణీ కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు 'యువత-ఉపాధి-సంక్షేమ పథకాలు' అంశంపై సదస్సు జరుగుతుందని వారు చెప్పారు. సదస్సుకు ముఖ్యఅతిధిగా ఎంఎల్‌సీ పి.వి.ఎన్. మాధవ్, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు పాల్గొంటారు. వివరాలకు 92471 66511, 92471 87355 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No:14/2017-18/SE/EE(PL&C)/GVMC, Dt:24-08-2017

Tender Notice No:16/2017-18/EE(PL&C)/GVMC, Dt:24-08-2017

| | |
|---|---|
| 01. Number of Works | : SE Level - 03 (Three) |
| | : EE Level - 01 (One) |
| 02. Value of Works (ECV) | : SE Level Rs.62.25 Lakhs |
| | EE Level Rs.8.02 Lakhs |
| 03. Down Loading Starting Date | : 24-08-2017 @ 09.00 PM |
| 04. Down Loading End Date | : 08-09-2017 @ 10.30 AM |
| 05. Last date of Submission of bid | : 08-09-2017 @ 10.45 AM |
| 06. Date of opening Tenders | : 08-09-2017 @ 10.45 AM |

Further details at http://www.apeprocurement.gov.in

O/o the Superintending Engineer (PL&C), GVMC

Sd/-xxx

For Commissioner, GVMC

# విజయభాను

## సంపాదకీయం

### రగులుతున్న డోక్లామ్..

చైనాతో డోక్లామ్ వివాదం రగులుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనకు రావడం, ఒప్పందాలు కుదుర్చుకోవడం హర్షణీయమైన పరిణామం. ఊహించిన రీతిలోనే దేవుబాకు ఘనస్వాగతం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ, దేవుబా మధ్య సమగ్ర చర్చలు సాగడంతో పాటు రెండు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకా లు జరిగాయి. సందర్భానుసారం ప్రాంతీయ సంబంధాలు, వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. దేవుబా ఉన్నతస్థాయి వ్యాపార బృందంతో తరలివచ్చారు కనుక వాణిజ్యం ప్రధానాంశమైంది. సరిహద్దు మీదుగా సాగే రెండు విద్యుత్ లైన్స్‌ను ఇరువురు ప్రధానులు ఉమ్మడి గా ప్రారంభించారు. నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ ఉమ్మడి పత్రికా సమావేశంలో హామీ ఇచ్చారు. నేపాల్ భారత వ్యతిరేక కార్యకలాపాలకు వేదిక కాబోదని నేపాల్ ప్రధాని దేవుబా హామీ ఇచ్చారు. నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టమనీ, ఇంధనం, జలవనరులు తదితర రంగాలలో ప్రాజెక్టుల కోసం రెండు దేశా లు ఉమ్మడి కృషి సాగిస్తున్నాయని ప్రధాని మోదీ వివరించారు. నేపాల్‌లో భారత్ చేపట్టే జలవిద్యుత్ కేంద్రానికి (అరుణ్ 3) భూమిని సమకూర్చినట్టు వెల్లడించిన దేవుబా, ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఇటీవలి వరకు రెండు దేశాల మధ్య ఉద్రిక్త సంబంధాలే ఉన్నాయి. హటాత్తుగా ఈ ఇచ్చికోవడం, పుచ్చుకోవడం సాగడం వెనుక డోక్లామ్ వివాద నేపథ్యం ఉన్నది. నేపాల్‌తో సత్సంబంధాల విషయంలో భారత్ అప్రమత్తమైందని తెలుస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదం తలెత్తగానే భూటాన్ యథావిధిగా భారత్ అనుకూల వైఖరి తీసుకున్నది. కానీ నేపాల్ ఇందుకు భిన్నంగా తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. నేపాల్ విదేశాం గ మంత్రి కృష్ణ బహదూర్ మహరా తమ తటస్థ వైఖరిని పదిహేను రోజుల కిందట స్పష్టం చేశారు. (భారత్- చైనా) సరిహద్దు వివాదంలో నేపాల్‌ను ఈ వైపు లేదా ఆ వైపు లాగడం జరుగదు. భారత్, చైనా శాంతియుతంగా దౌత్య మార్గాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని నేపాల్ కోరుకుంటున్నది అని ఆయన వివరించారు. డోక్లామ్ వివాదం తలెత్తిన తరువాత ఢిల్లీలోని చైనా రాయబారి స్వయంగా నేపాల్ రాయబార కార్యాలయానికి వెళ్ళి మంతనాలు జరిపారు. నేపాల్ తటస్థ దేశం శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నది అంటూ ఢిల్లీలోని నేపాల్ రాయబారి దీప్ కుమార్ భారత్ అనుకూల వైఖరి తీసుకోవడం లేదని స్పష్టంగానే చెప్పారు. డోక్లామ్ గొడవ సాగుతుండగానే చైనా ఉప ప్రధాని వాంగ్ యాంగ్ పాకిస్థాన్‌లో స్వాతం త్ర్య వేడుకలకు హాజరై అక్కడి నుంచి నేపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా నేపాల్‌తో ఇంధనంతో పాటు అనేక రంగాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే అక్టోబరులో చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ నేపాల్ పర్యటిస్తున్నారు. నేపాల్‌ను తటస్థం గా మార్చడంలో చైనా విజయవంతమైందనేది స్పష్టం. డోక్లామ్ ప్రాంతంలో భారత్‌పై ఎదురు సవాళ్లు విసురుతున్న చైనా తాము కశ్మీర్‌లో, కాలాపానీలో ప్రవేశిస్తే ఎట్లా ఉంటుందని హెచ్చరించిం ది. డోక్లామ్ చైనా, భారత్, భూటాన్ దేశాల కూడలిలో ఉన్నది. ఇదే విధంగా కశ్మీర్ భారత్, చైనా, పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ప్రాంతం. కాలాపానీ భారత్, చైనా, నేపాల్ కూడలి. చైనా బెదిరింపుల నేపథ్యంలో భారత్‌కు నేపాల్‌తో ఉద్రిక్తతలను సడలించుకోవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డది. ఈ నేపథ్యంలోనే దేవుబా భారత్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడ్డది. నేపాల్‌లో ఎవరు అధికారం చేపట్టినా తమ మొదటి పర్యటనగా భారత్‌ను సందర్శిస్తారు. దేవుబా కూడా మొదటి విదేశీ పర్యటనగా ఢిల్లీలో అడుగు పెట్టారు. కానీ జూన్‌లో అధికారం చేపట్టిన దేవుబా ఢిల్లీ రావడానికి ముందే, నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో చైనా వేగంగా పావులు కదిపింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తత చైనాకు అనుకూలంగా కలిసివచ్చింది. నేపాల్‌లో మధేసి ఆందోళన మూలంగా 2015 సెప్టెంబరు నుంచి 2016 ఫిబ్ర వరి వరకు ఆ దేశానికి భారత్ నుంచి రవాణా సదుపాయాలు నిలిచిపోయాయి. మందులు, వంటగ్యాస్ మొదలుకొని అనేక వస్తువులకు కొరత ఏర్పడటంతో భారత్ వ్యతిరేకత ప్రబలింది. పథకం ప్రకారం భారత్ తమపై ఒత్తిడి తెస్తున్నదనే అభిప్రాయం నేపాలీలకు ఏర్పడ్డది. దీనిని చైనా అనుకూలంగా మలుచుకున్నది. పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువులు సరఫరా చేసింది. రవాణా కోసం దాదాపు ముప్ఫై మార్గాలను తెరిచింది. గత ఏడాది నేపాల్‌కు రుణ సహాయం అందించిన దేశాలలో చైనా భారత్‌ను అధిగమించింది. వన్ బెల్ట్ వన్ రోడ్ సమావేశాన్ని భార త్ బహిష్కరిస్తే, నేపాల్ మాత్రం హాజరైంది. చైనా ఒక్క నేపాల్‌తోనే కాదు, భారత్ పొరుగు దేశాలన్నిటితోనూ సాన్నిహిత్యం పెంచుకుంటూ తన ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది.

## సిరీస్‌పై కన్నేసిన టీమిండియా



పల్లెకెలె: తొలి రెండు వన్డేల్లో విజయాలతో జోరు మీదున్న విరాట్ కోహ్లి నేతృత్వంలోని టీమిండియా సిరీస్ పై కన్నేసింది. హ్యాట్రిక్ విజయాలు సాధించి ఇంకా రెండు వన్డేలు మిగిలి ఉండగానే సిరీస్ ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఐదు వన్డేల సిరీస్ లో భాగంగా మొదటి వన్డేలో ఘన విజయం సాధించిన భారత్.. రెండో వన్డేలో పోరాడి గెలిచింది. దాంతో సిరీస్ లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలోనే ఆదివారం పల్లెకెలె వేదికగా జరుగుతున్న మూడో వన్డేలోనూ విజయం సాధించి సిరీస్ ను కైవసం చేసుకునేందుకు భారత్ కసరత్తు చేస్తోంది. ఇక్కడే జరిగిన రెండో వన్డేలో ఓటమి అంచుల వరకూ వెళ్లి గట్టెక్కిన విరాట్ సేన.. ఈసారి ఎటువంటి ఉదాసీనతకు తావివ్వకూడదనే యోచనలో ఉంది. రేపు మధ్యాహ్నం గం.2.30 ని.లకు ఇరు జట్ల మధ్య మూడో వన్డే జరుగనుంది.

ఒకవైపు సిరీస్ కోసం భారత్ తపిస్తుంటే, మరొకవైపు లంకేయులి పరువు దక్కించుకోవాలని చూస్తున్నారు. ఇరు జట్ల మధ్య జరుగుతున్న ఓవరాల్ ద్వైపాక్షిక సిరీస్ లో ఇప్పటివరకూ శ్రీలంక బోణి కొట్టలేదు. దాంతో కనీసం ఒక్క మ్యాచ్ ను గెలిచి గౌరవం కాపాడుకోవాలనే యోచనలో లంక ఉంది. కాగా, శ్రీలంక రెండు వన్డేల్లో విజయం సాధిస్తే నేరుగా ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ ను నిలువరించేందుకు లంక జట్టు శాయశక్తులా ఒడ్డుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**ఇది మూడోది మాత్రమే..**

ఈ స్టేడియంలో భారత్-శ్రీలంక జట్ల మధ్య పెద్దగా వన్డేలు జరగలేదు. మొన్న జరిగిన రెండో వన్డే ఒకటైతే, అంతకుముందు ఒక వన్డే మ్యాచ్ మాత్రమే ఇక్కడ భారత్ ఆడింది. 2012లో పల్లెకెలెలో శ్రీలంకతో ఆడిన తన మొదటి వన్డే మ్యాచ్ లో భారత్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తరువాత గత గురువారం జరిగిన మ్యాచ్ లో భారత్ మూడు వికెట్లతో గెలుపొందింది. రేపటి మ్యాచ్ లో భారత్ గెలిస్తే ఇక్కడ హ్యాట్రిక్ విజయాల్ని సాధించడమే కాకుండా, సిరీస్ ను కూడా దక్కుతుంది.

## సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్



ఇస్లామాబాద్: పనామా ఆరోపణలు, ఆపై సుప్రీంకోర్టు తీర్పుననుసరించి పాకిస్థాన్ ప్రధాని గద్దె నుంచి నవాజ్ షరీఫ్ ప్రస్తుతం ప్రజా మద్దతును కూడగట్టే పనిలో ఉన్నారు. దేశవ్యాప్తంగా ర్యాలీలు, సభలు నిర్వహిస్తూ తనపై వచ్చినవన్నీ ఆరోపణలేనని చెప్పుకొస్తున్నారు . ఇక ఆయన కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టు అనర్హత వేటు తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ ఓ పిటిషన్ దాఖలు చేశారు.

షరీఫ్ తరపున ఆయన కూతురు మర్యమ్ నవాజ్, తనయులు హుస్సేన్ నవాజ్ మరియు హస్సన్ నవాజ్, అల్లుడు కెప్టెన్ సఫ్దార్‌లు పిటిషనర్లుగా పేర్కొంటూ న్యాయవాది సల్మాన్ అక్రమ్ రాజా రివ్యూ పిటిషన్‌ను ఫైల్ చేశారు. అక్రమ ఆరోపణలపై విచారణ అంశం అసలు కోర్టు పరిధిలోకే రాదంటూ వాళ్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.

దుబాయ్ కంపెనీలకు చెందిన ఆదాయాన్ని 2013 ఎన్నికల సమయంలోని నామినేషన్ పేపర్లలో షరీఫ్ పేర్కొనలేదంటూ పనామా పేపర్ల లీకేజీతో వెలుగులోకి రాగా, ఆ ఆరోపణలపై విచారణ చేపట్టిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయన దోషిగా ప్రకటించి ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

పాక్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 62(1)(ఫ్) ప్రకారం ఆయనపై అనర్హత వేటు వేస్తూ జూలై 28న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేయగా, ఆయన కుటుంబ సభ్యులు ఇప్పుడు రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు.

## బంగారం దిగుమతులు బ్యాన్



న్యూఢిల్లీ : దక్షిణ కొరియా నుంచి విపరీతంగా బంగారం, వెండి దిగుమతులు పెరుగుతుండటంతో, వీటిపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ ఉత్పత్తులను నియంత్రిత కేటగిరీలోకి చేర్చింది. దీంతో బంగారం, వెండిని దిగుమతి చేసుకోవాలంటే దిగుమతిదారులు ముందస్తుగా ప్రభుత్వం వద్ద నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. జూలై 1 నుంచి ఆగస్టు 21 వరకు మధ్య కాలంలో దక్షిణ కొరియా నుంచి 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన బంగారం దిగుమతులు చేసుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాయిన్లు, ఆభరణాల రూపంలో అన్ని రకాల బంగారం, వెండి ఉత్పత్తులపై ఈ పరిమితి విధిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది.

బేసిక్ కస్టమ్ డ్యూటీ లేకుండా దక్షిణ కొరియాకు, భారత్‌కు మధ్య ఉచిత వాణిజ్య ట్రేడ్ జరుగుతోంది. ఉచిత వాణిజ్య ఒప్పందం లేని దేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ఉత్పత్తులపై 10 శాతం కస్టమ్ డ్యూటీ ఉంది. చైనా తర్వాత ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారునిగా భారత్ ఉంది. ప్రస్తుతం 400 ప్లస్ ఉత్పత్తులు నియంత్రిత దిగుమతుల జాబితాలో ఉన్నాయి. వాటిలో జంతువులు, కొన్ని విత్తనాలు, యూరేనియం, పేలుడు పదార్థాలున్నాయి. డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగానే ఈ నిషేధం ఉందని, ఎఫ్‌టీఏ నిబంధనలను ఇది ఉల్లంఘించడం లేదని అధికారులు పేర్కొన్నారు. జూలైలో బంగారం దిగుమతులు 95 శాతం పెరిగాయి.

## కశ్మీర్‌లో ఉగ్రదాడి

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో తెల్లవారుజామున ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పుల్వామాలో పోలీసు లైన్ల వద్ద కాపలాగా ఉన్న భద్రతా సిబ్బందిపై మెరుపు దాడికి దిగారు. ఈ ఘటనలో ఆరుగురు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు, మరో ఇద్దరు పోలీసులు ఉన్నారు.

ఆసుపత్రిలో ఓ జవాన్ అమరుడయ్యారు. ఈ ఘటన అనంతరం ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతంలో భద్రతాసిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

## సమకవియం

### 'గుంటూరు గుంటడు'

ఒర్ర, ఒర్ర గున్నడు
చీమ మిరపకాయ లా గున్నడు
వళ్లు విరుస్తున్నడు
గుంటూరు గుంటడు
ఏ గోతిలో పడ్డడో!
చదువు కొమ్మని కాలేజికి పంపిస్తే;
చదువు పిచ్చ లేకుండా!
పిట్టలను వలవేస్తుంటడు.
విజల్ వేస్తుంటడు
కన్ను కొట్టి, కొంటి చేష్టలు చేస్తుంటాడు ...॥ఒర్ర॥
గుంట కన్పిస్తే గుద్దుకొని వెల్తడు
ఎనెన్ని ట్రిక్కులు ప్లే చేస్తూ;
ఒళ్లు తగలాలని చూస్తడు
అమ్మవారి గుడియైనా!
దేవుడి గుడియైనా! లెక్కచెయ్యిడు
అదే ధ్యాసలో ఉంటడు
పెద్దలు ప్రక్కనున్నా!
భయభక్తులుండవు ...॥ఒర్ర॥
అలాంటోడికి;
పెళ్లైన మరుచటి రోజే; అధిక
ఆషాడం తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
అత్తోరికి చెప్పకుండా కన్నోరింటికి
కన్నోరికి చెప్పకుండా అత్తోరింటికి
తిరుగులు మరుగులు చేసే పిచ్చ పెళ్లం
తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
పెళ్లమని చెయ్యివేస్తే;
లింగి పట్టి లాగి లంగడి చేస్తే ఉంటది... ఉంటది
గృహ హింస చేస్తున్నడని
జైల్‌లో పెడ్తే ఉంటది... ఉంటది ...॥ఒర్ర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293


## పంచాంగం


మాసం : భాద్రపద; తిథి: షష్ఠి రా.11.07;
స్వాతి రా.7.21; రా.వ.1.25ల 3.09

**ఆదివారం**
**27-08-2017**

**మేషం** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. **వృషభం** : వృత్తి పరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసు కుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహ రించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. **మిధునం** : తలపెట్టిన పనులు వేగ వంతమవుతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. బ్యాంక్ వ్యవహా రాలలో మెళకవ వహించండి. **కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయా లను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాట వేయండి. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. **కన్య** : విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. **తుల** : రవాణా రంగాలలోని వారికి చికాకులు తప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. **వృశ్చికం** :వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించ వలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. **ధనుస్సు** : విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. **మకరం** : నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. అయినవారితో ఉల్లా సంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **మీనం** : విందు వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

## శేషశయనా... అనంత పద్మనాభ






శ్రీ మహావిష్ణువు 108 దివ్యదేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ చిద్విలాసమూర్తి మహారూపాన్ని ఇక్కడ వీక్షించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కాబట్టే ఆ పురుషోత్తముడిని పద్మనాభుడిగా పిలుస్తాం. శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో వెలువడిన సంపద యావత్ ప్రపంచదృష్టిని ఆకర్షించింది. లక్షల కోట్లు విలువచేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవత రించారు. అనంతమంటే అంతు లేనిదని అర్థం. అంత సంపదను వందల సంవత్స రాలుగా ఆలయంలో నిక్షిప్తం చేసుకున్న ఆ స్వామి నిజంగా అనంతుడే. లోకంలో సంభవించే విపత్తులను అడ్డుకునేందుకు ఆ పరంధాముడు పలు అవతారాలు ఎత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేశాడు. ఆర్తితో పిలిస్తే భక్తులను ఆదుకుంటారు. అనంత మైన ఆ పరమాత్ముడు స్వయంగా వెలసిన క్షేత్రమే శ్రీఅనంత పద్మనాభక్షేత్రం.

స్వామిని పూజించిన బలరాముడు

ఈ ఆలయ ప్రస్తావన పలు పురాణాల్లో, ఇతిహాసాల్లో వుంది. బలరాముడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్టు శ్రీమద్ భాగవతం తెలుపుతోంది. స్వామివారి మహత్యాన్ని పేర్కొంటూ 12 మంది ఆళ్వా రుల్లో ఒకరైన నమ్మాళ్వారు అనేక రచనలు చేశారు. కలియుగం ప్రారంభమైన రోజున ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆలయ చరిత్రపై కచ్చితమైన సమాచారం లేదు. వేల సంవత్స రాల నుంచి ఆలయం నిత్యపూజలు అందు కున్నట్టు ఆలయానికి చెందిన రికార్డులు వెల్లడిస్తున్నాయి.

అనంతశయన మహత్య

అనంతపద్మనాభుడు ఎలా ప్రత్యక్షమయ్యాడు అన్న దానిపై అనంతశయన మహత్య గ్రంథం వివరాలను తెలుపుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం దివాకరముని అనే విషు? భక్తుడు వుండేవాడు. నిత్యం విష్ణునామ సంకీర్తనతో ఆయన నిమగ్నమయి వుండేవాడు. ఒకరోజు భగవానుడు ఆయనకు బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యాడు. ముద్దులొలికే ఆ పిల్లవాడిని చూసిన దివాకరుడు తన నివాసంలో వుండాలని కోరాడు. అయితే ఆ పిల్లవాడు సాక్షాత్తు పరమాత్ముడే అన్న అంశాన్ని ముని గుర్తించలేకపోయారు. దీనిపై స్పందించిన చిన్నారి తాను చేసే పనులకు ఎలాంటి అడ్డుచెప్పకూడదని ఒకవేళ చెబితే వెళ్లిపోతానని నిబంధన పెడుతాడు. కొన్నిరోజులకు పిల్లవాడు చేసే అల్లరి ఎక్కువయింది. ఒకనాడు ముని తపోదీక్షలో వుండగా సాలగ్రామాలను తీసుకువచ్చిన స్వామి అతని నోటిలో వేస్తాడు. దీంతో మునికి తపోభంగమైంది. పిల్లవాడిపై పట్టరాని కోపం ప్రదర్శిస్తాడు. పిల్లవాడు వెంటనే అద ృశ్యమవుతూ తనను తిరిగి చూడాలంటే అనంతన్‌కాడు దగ్గరకు రమ్మని చెబుతాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన నివాసంలో బాలుడిగా వున్న అంశాన్ని దివాకరముని గుర్తిస్తాడు. వెంటనే స్వామిని అన్వేషిస్తూ సముద్రతీరప్రాంతానికి చేరుకుంటాడు. అక్కడ వున్న భారీ వ ృక్షం నేలపై పడి శ్రీమహావిషు?వుగా రూపాంతరం చెందింది. స్వామివారు భారీ రూపంగా దర్శనమిచ్చారు. అనంతుని దర్శనంతో అమితానందం చెందిన దివాకరముని అంతటి పెద్ద రూపాన్ని వీక్షించలేనని ప్రార్థించడంతో యోగదండం కంటే మూడింతలు పెద్దగా మారిపోయారు. స్వామిని కనులారా వీక్షించిన ముని స్వామికి ఒక టెంకాయలో మామిడికాయను వుంచి ప్రసాదంగా ఇస్తారు. ఇప్పటికీ ఈ పూజా విధానం ఆలయంలో కొనసాగుతుండటం విశేషం. ఈ క్షేత్రానికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో వుంది. నంబూద్రి సన్యాసి వివమంగళ స్వామియార్ అనే విష్ణు భక్తుడికి కూడా అనంతుడు ఇలానే దర్శనమిచ్చినట్టు తెలుస్తోంది.

**మూలవిరాట్టును మూడు ద్వారాల్లో నుంచి దర్శించాలి**

స్వామివారి మూలవిరాట్టును ఒక ద్వారం నుంచి మనం వీక్షించలేం. పెద్ద విగ్రహం కావడంతో తలను, చేతిని, పాదాలను వేర్వేరు ద్వారాల నుంచి వీక్షించాలి. రాజా మార్తాండవర్మ పాలనా సమయంలో వేల సాలగ్రామాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ రోజుల్లో 4వేల శిల్పకారులు, 6వేలమంది కార్మికులు, నూరు ఏనుగులు ఆరు నెలల పాటు శ్రమించి ఆలయంలోని పలు కళాకృతులను ఏర్పాటుచేసినట్టు తెలుస్తోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 1న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

విజయనగరం: జిల్లా స్థాయి యువజనోత్సవాలు సెప్టెంబరు నెల 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఒక అధికారిక ప్రకటన వెలువడింది. స్థానిక జిల్లా నందు మహారాజ (అటానమస్) కళాశాల జరిగే ఈ యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, వన్ యాక్ట్ ప్లే (హిందీ / ఇంగ్లీష్), వక్తృత్వ పోటీలు (హిందీ / ఇంగ్లీష్), కర్ణాటక / హిందూస్థానీ గాత్రం, సాంప్రదాయ వాయిద్యాలు పిల్లన గ్రోవి, వీణ, సితార, మృదంగం, తబలా, హార్మోనియం (లైట్), గిటార్‌లలో సాంస్కృతిక పోటీలు నిర్వహించబడును. డివిజినల్ స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారు. డివిజినల్ స్థాయిలో ప్రథమ స్థానం గెలుపొందిన వారు 3 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్ కార్డ్ జెరాక్స్ కాపిలతో నేరుగా సెప్టెంబరు 1వ తేదీ ఉదయం 9.00 గంటలకు మహారాజ (అటానమస్) కళాశాల, విజయనగరం పోటీలలో పాల్గొనవచ్చున్నారు.

# ముమ్మరంగా వనితా కార్డులు పంపిణీ



ఎల్.కోటలో వనితా ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

లక్కవరపుకోట: శృంగవరపుకోట అర్‌టిసి డిపో పరిధిలో సిబ్బంది వనితా ఫ్యామిలీ కార్డులు పంపణీని ముమ్మరం చేశారు. వనితా కార్డు ఫ్యామిలీ వక్షోత్సవాలు సందర్భంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. డిపో మేనేజరు మల్లిఖార్జునరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యామిలీ కార్డులు శనివారం అందచేయడం జరిగింది. తెలుపు కార్డు కలిగిన కుటుంబానికి వనితా కార్డు అందచేస్తున్నట్లు డి.ఎం. చెప్పారు. కార్డులో ఐదుగురు సభ్యులు వరకు 10 శాతం రాయితీపై పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్‌లలో తమ గ్రామాల నుంచి జిల్లా, రాష్ట్ర కేంద్రాలకు ప్రయాణం చేయవచ్చునని చెప్పారు.

అలాగే ఐదు లక్షల వరకు ఇన్సురెన్సు కవరేజి కార్డు హోల్డరుకు ఉంటుందని చెప్పారు. పక్షోత్సవాలు ఈ నెల 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా డి.ఎం. చెప్పారు.

గ్రామాల్లో ఎవరైన నిరుద్యోగులు ముందుకు వస్తే వారికి కార్డులు పంపిణీ బాధ్యత ఇస్తామన్నారు. వారు ముందుగా సంస్థకు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లిస్తే ప్రతి కార్డుకు వారికి 10 రూపాయలు కమీషన్ అందచేస్తామన్నారు. డిపో పరిధిలోని నిరుద్యోగులు ఈ కార్డు సద్వినియోగం చేసుకోవలసిందిగా డి.ఎం.మల్లిఖార్జునరావు చెప్పారు.

### దుర్మార్గులకు, రౌడీషీటర్లకు

# రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది



విజయనగరం: దుర్మార్గులకు, రౌడీషీటర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుధన్నుగా నిలుస్తోందని శాసనమండలి సభ్యులు, వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వినర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల, కాకినాడలలో అధి కారాన్ని, ధనాన్ని ఖర్చు చేసి, ఎన్నికలలో గెలవాలని టి.డి.పి సర్కార్ యోచిస్తోందన్నారు. ఎ.వి.సుబ్బారెడ్డి అరాచకాలను నియంత్రించకపోతే ప్రశాంతమైన కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ పడగవిప్పే ప్రమాదముందన్నారు. టివిలలో అభిరుచి మధు కత్తితో నడిరోడ్డుమీద స్వైర విహారం చేసినప్పటికి అతనిని అరెస్ట్ చేయకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వం రౌడీ షీటర్లకు, దుర్మార్గులకు అండగా ఉంటోందన్నారు. జులై, ఆగష్టు నెలల్లో ప్రభుత్వ పరిపాలనను గాలి కొదిలి ముఖ్యమంత్రి, మంత్రులు నంద్యాల, కాకినాడ ఎన్నికలపైనే దృష్టి కేంద్రీకరించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాదరణను తట్టుకోలేకే టిడిపి ఇలాంటి తప్పుడు కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు. ఇటు వంటి పరిణామాలు పునరావృతం అయితే బీహార్ రాష్ట్రాన్ని తలపిస్తుందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, శాంతిభద్రతలు కాపాడాలని సోమవారం నంద్యాలలో జరిగే ఎన్నికల కౌటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగితే చూడాలన్నారు. విలేఖరుల సమావేశంలో రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బొద్దాన అప్పారావు, పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, నడిపీన శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు, జిల్లా సేవాదళ అధ్యక్షులు మారంబాల బ్రహ్మారెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోడశింగి ఈశ్వరరావులు పాల్గొన్నారు.

### రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థి మృతిపై

# ప్రిన్సిపాల్ రమాదేవి సస్పెన్షన్

**జిల్లా కో-ఆర్డినేటర్ చంద్రావతి**

నెల్లిమర్ల: స్థానిక ఎపి సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఎ. నీలిమ అనే విద్యార్థి ఇటీవల జ్వరంతో మృతి చెందిన సంఘటనపై తీవ్రంగా స్పందించిన జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్ ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.వి. రమాదేవిని సంస్థకు సరండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కలక్టర్ నివేదిక మేరకు ఎ.పి.సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కల్నల్ వి. రాములు ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారని రెసిడెన్సియల్ పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ బి. చంద్రావతి తెలిపారు. ఈమె స్థానంలో ఆ పాఠశాల సివిక్స్ లెక్చరర్ కే. శ్రీదేవికి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అదే విధంగా ఆ పాఠశాలలో పార్ట్-టైం ఆరోగ్య పర్యవేక్షకురాలుగా పనిచేస్తున్న వై.నాగమణి మరియు హౌస్ టీచర్ గా పని చేస్తున్న బి.వి. విష్ణుప్రియలను ఇప్పటికే విధులనుండి తొలగిస్తూ కలక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

### చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో

# రోగులకు మెరుగైన సౌకర్యాలు

చీపురుపల్లి: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదని జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి డా. జి.ఉషశ్రీ తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రోగుల సౌకర్యాల కల్పనకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఖాతాకు రూ.4,25,634 లు విడుదల అయ్యాయని, ఇప్పటివరకు రూ.3,80,744 లు ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. విడుదలైన నిధులను రోగులకు అవసరమైన మందులకు, సౌకర్యాల కల్పనకు ఖర్చు చేయడం జరుగుతున్నదని ఆమె తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో 42 మంచాలు కలవని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల వలన రోగుల తాకిడి ఎక్కువగా వున్నందున, మంచానికి ఇద్దరి చొప్పున రోగులను కేటాయించడం జరుగుతున్నదని, మిగిలిన సమయంలో మంచానికి ఒక్కరు చొప్పున రోగులు ఉంటారన్నారు. స్థానిక సి.హెచ్.సి. ఆసుపత్రుల అభివృద్ధి నిధులు ప్రక్కదారి పడుతున్నాయని వస్తున్న ఆరోపణలు వార్తలు వాస్తవం కాదని జిల్లా ఆసు పత్రుల సేవల సమన్వయాధికారి డా.జి.ఉషశ్రీ ఖండించారు.

# గ్రామాల్లో నూతన జన్మభూమి కమిటీల ఏర్పాటు


గబ్బాడ నూతన జన్మభూమి కమిటీ

నర్సీపట్నం : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ గ్రామంలో జన్మభూమి కమిటీలను మారుస్తున్నట్లు ఎంపిపి సుకల రమణమ్మ తెలిపారు. ఈ మేరకు మంత్రి అయ్యన్న పాత్రుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇప్పటికే జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. శనివారం గబ్బాడ గ్రామంలో సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి, గ్రామ కమిటీ అధ్యక్షులు పెట్ల అప్పలనాయుడు సమక్షంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సర్పంచ్, ఎంపిటిసి, ఇద్దరు సోషల్ వర్కర్లు, డ్వాక్రా మహిళలు, పంచాయతీ సెక్రటరీలు ఈ కమిటీలో ఉంటారన్నారు. శనివారం 9 పంచాయతీల్లో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ నాయకులు సుకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

# సిరులు కురిపిస్తున్న సరుగుడు పంట

రావికమతం : మండలంలో వారంరోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు సరుగుడు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఒక పక్క వరినాట్లు వేస్తూనే మరో పక్క సరుగుడు మొక్కలు నాటేందుకు సమాయత్తమవుతున్నారు. వర్షాలకు తోడు ఒకటో తారీఖున విడుదల చేసిన రిజర్వాయర్ నీరు కూడా కలిసి రావడంతో ఇదే అనుకూలమైన సమయమని రైతులు చెబుతున్నారు. మండలంలోని ఎర్రవాయి, పి.పొన్నవోలు, కుముందానిపేట, మర్రివలస, వమ్మవరం, తట్టబంద తదితర గ్రామాల్లో మారుమూల నుంచి సరుగుడు మొక్కలు ముమ్మరంగా నాటుతున్నాయి. అయితే సాధారణ మొక్కల కంటే హైబ్రీడ్ రకాలైన క్లోనల్, జింజానియా రకాల సాగుకే ఆసక్తి చూపుతున్నారు.

# ఈ ఏడాది 25 కోట్లు మొక్కలు నాటాడమే లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎన్.ప్రతీప్‌కుమార్


మొక్కలు నాటుతున్న దృశ్యం

నర్సీపట్నం : ఈ ఏడాది 25 కోట్లు మొక్కలు నాటాడమే లక్ష్యమనిఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎన్.ప్రతీప్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో వనం మనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఆయనతో ఎంపిపి సుకల రమణమ్మ, డిఎఫ్ఒ శేఖర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర తదితరులు మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. డబ్బులు ఎన్ని ఎక్కువ ఉన్నప్పటికీ రాత్రి రాత్రి మీదే భవనాలు నిర్మించడం, బ్రిడ్జిలు నిర్మించడం చేయవచ్చు నన్నారు. మొక్కలు నాటి చెట్టుగా ఉదయానికి తయారు చేయడం కష్టమన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని బాలికలందరూ ప్రతీ కార్యక్రమానికి గుర్తుగా చెట్లను నాటాలన్నారు. 2017-2018కు సంబంధించి నర్సీపట్నం డివిజన్‌లో 15లక్షల మొక్కలను నర్సరీలో పెంచామన్నారు. ఆర్టీసి కాంప్లెక్స్‌లో ఇటీవల మొక్కలు పంపిణీ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. అలాగే గోరిం టాకుతో పాటు ఇంటి దగ్గర పెంచుకునే మామిడి, జామ, ఉసిరి వంటి చెట్లను మున్సిపాలిటీలో ఇంటింటికి పంపిణీ చేయడం రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచిందని మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అన్నారు. నర్సీపట్నం డివిజన్ విశాఖజిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రత్యేక స్థానం పొందిందని కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారి కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.రవీంధ్రనాథ్, అధ్యాపకులు సాయి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సావిత్రిదేవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. . పాఠశాలకు చెందిన విద్యార్థినులు రేణుక, తదితర బృందాలు వేసిన నృత్య గీతాలను అందరూ ఆసక్తిగా తిలకరించారు.

# నివాసాల మధ్య పశువుల పాకలను తొలగించాలి

### ప్రత్యేకాధికారి మహాలక్ష్మి



నర్సీపట్నం : ప్రజల నివాసాల మధ్య పశువుల పాకలు తొలగించడం ద్వారా దోమకాటు నుండి కాపాడవచ్చునని మండల ప్రత్యేకాధికారి సిహెచ్.మహాలక్ష్మి కోరారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో దుగ్గాడ గ్రామంలో అధికారులంతా దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థుల భాగస్వామ్యం అధికమవడంతో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, రేషన్‌షాపు, సాక్షరభారత్ కేంద్రాలు, హాస్టళ్లను తనిఖీచేస్తామని చెప్పారు. మన గ్రామం మన విశాఖ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనావాసాల మధ్య పశువుల పాకలను తొలగించాలని సూచించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి పక్కనే ఉన్న మురుగును తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో అవసరమైన వారికి 20 ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు అధికారులను గ్రామాల్లోని పంపారన్నారు.

ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని సమస్య ఉంటే వారికి తెలియజేయాలని కోరారు. తహసీల్దార్ వి.వి.రమణ, ఎంపిడిఒ బిహెచ్‌వి.రమణబాబు, ఎంఇఒ శైలజ, హౌసింగ్ జెఇ జికెఎస్.నాయుడు, ఏసిబిపిఒ జివి.రమణి, ఏబిసిడబ్ల్యూఒ, ఏఎస్‌డబ్ల్యూఒ ఇతర మండల అధికారులు పాల్గొన్నారు. రాత్రి బస చేసేందుకు సన్నద్ధమయ్యారు.

# వాడవాడలా వినాయక ఉత్సవాలు, ఉత్సాహంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న యువత

వేపాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 25న ప్రారంభమైన ఈ ఉత్సవాలను కొన్ని గ్రామాల్లో పార్టీల వారీగాను, మరికొన్ని గ్రామాల్లో యువజన సంఘాలు, భజన బృందాల ఆద్వర్యంలోను పాటాపోటీగా వినాయకుడిని ప్రతిష్టించి ఉత్సాహంగా నిర్వ హిస్తున్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో మూడు రోజుల పాటు ఉత్సవాలు జరిపేందుకు యువత ఉత్సాహంగా ముందడుగు వేస్తున్నారు. పలు గ్రామాల్లో వాతావరణం అనుకూలిస్తే సాంస్కృతిక కార్యక్రమాలు, లడ్డూల వేలం వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు యువతసిద్దంగా ఉన్నారు. మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేసి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు తమవంతు కృషి చేశారు.

# పాడి రైతులకు నగదు పంపిణీ

నర్సీపట్నం : విశాఖ డెయిరీ అందిస్తున్న పథకాలను సద్వినియోగం పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు.

శనివారం ధర్మసాగరం గ్రామంలో 45 మంది పాడి రైతులకు ఒక్కొక్కరికి రూ.30వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 45 మంది రైతులకు రూ.13.50లక్షలు పంపిణీ చేశారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని పాడి రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ మేనేజర్ సిహెచ్. సత్యనారాయణ, సూపర్‌వైజర్ మోహన్, డెయిరీ ప్రిన్సిపాల్ అప్పలరాజు, సెక్రటరీ నూకరాజు, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

# వేములపూడిలో మొక్కలు నాటే కార్యక్రమం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం వనం మనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మొక్కలు పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. అనంతరం కస్తూర్బా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి, వైద్యాధికారి సౌమ్య, పాఠశాల ప్రత్యేకాధికారి కె.భవాని, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులకు నోటిగోళ్ల టీకాలు

నర్సీపట్నం : పశువులకు నోటిగోళ్ల టీకాలు వేయాలని నర్సీపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ధనిమిరెడ్డి వారి వీధిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి 32 ఆవులకు, 45 గేదేలకు టీకాలు వేశారు. సెప్టెంబర్ 25వ తేదీ వరకు అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పశువులకు నోటిగోళ్లవ వ్యాధి ఒక వైరస్ క్రిమి వల్ల సంభవిస్తుందన్నారు. వ్యాధిసోకిన పశువులు నోటిలో పుండ్లు ఏర్పడి సొంగలు కారడం ఉంటాయన్నారు. పాల దిగుబడి సగానికి పడిపోతుందన్నారు. ఈ వ్యాధి చికిత్స కన్నా నివారణ ఎంతో మేలని, 3 నెలల దాటిన ప్రతీ పశువుకి ఈ టీకాలు వేయించాలని సూచించారు.

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**S.O.P.14/2017**

**Between:**
**1.Borra Raghu Ramayya**
**2.Smt.Borra Bhavani**
**3.Borra Santosh Kumar**
**4.Durga Prasanthi ...Petitioners**
**And : Nil ...Respondent**

**GENERAL NOTICE**

పై పిటిషన్ బొర్ర రఘురామయ్య వగైరాలు దాఖలు చేసుకొన్న **S.O.P** పిటిషన్‌లో లేటు బి.వి.ఆర్.సతీష్ యొక్క వారసులు నిమిత్తమై ఎవ్వరికైన ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి యందు **07/09/2017 ఉ॥ 10-30 గం॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని సదరు కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనియెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

**R.SRINIVASA RAO,**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No:9441343837**

**In the Hon'ble Court of the Principal District Judge At : Visakhapatnam.**

**T.O.P. 394/2016**

**Between:**
**Devarapalli Elizabeth Rose & 4 others...Petitioners**
**And**
**Basta Adinarayana & 13 others ...Respondents**

**NOTICE**

**To,**
**RESPONDENTS No's : 4 & 5:**
**R-4: Mohammed Habeebulla, S/o.Sirajuddin, aged about 47 years, Residing at : D.No.15-72, Seethammadhara N.E, Visakhapatnam.**
**R-5 : Gazia Begum, W/o.Mohammed Habeebulla aged about 45 years, Rest-do-**

పై నెంబరు పిటిషన్‌ను, మీపైనని, మరికొందరు పైనని Section 24 CPC ప్రకారం దాఖలు చేయగా మీకు పై పిటిషన్‌లో నోటీసు నిమిత్తం **తే.31-08-2017దికి** వాయిదా అయివున్నది. కావున **తే.31-08-2017దిన** మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన శ్రీ కోర్టులో **ఉదయం 10:30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేనియెడల పై పిటిషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి, శ్రీ కోర్టు వారు చట్ట పరంగా మీ పరోక్షమందు తీర్మానించడమగునని తెలియజేయడమైనది.

**V.RAVINDRA PRASAD**
**Advocate**
**Visakhapatnam.**

# అంబటిని ఆశీర్వదించండి

## - కొల్లు విజయకుమారి



కాకినాడ : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో 7వ డివిజన్‌లో టిడీపీ తరుపున అంబటి సత్య నారాయణ(చిన్న) బలపర్చిన అంబటి క్రాంతిని అన్ని వర్గాల ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని టిడీపీ మహిళా నాయకురాలు కొల్లు విజయ కుమారి పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో క్రాంతి ఎన్నికల ప్రచారం అంబరాన్ని అంటు తుందా అన్నట్లు దూసుకుపోతున్నారు. నామి నేషన్ల దాఖలు నుండి క్రాంతి, చిన్న యూత్, టిడీపీ ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ఏకధాటిగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహి స్తున్నారు. ఇతర పార్టీలు మాత్రం ప్రచారంలో చాలా వెనుకబడి పోయాయి. ఈ సందర్భంగా టిడీపీ విజయకుమారి మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఎపుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడే క్రాంతిని ఆదరించాలన్నారు. డివిజన్‌లోని మహిళలను వ్యక్తిగతంగా కలుస్తూ అంబటి క్రాంతికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో విశేష స్పందన లభిస్తుందని, ఇదే ప్రేమానురాగాలతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో క్రాంతిని కార్పొరేటర్‌గా గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో టిడీపీ నాయకులు అంబటి సత్యనారాయణ, అంబటి చిన్న యూత్ నాయకులు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కాపుల నిరసనలు



ఆలమూరు : కాపు ఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభానికి మద్ధతుగా మండల కేంద్రం ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం మండలాధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం వినాయకచవితి సందర్భం గా వినాయక విగ్రహాలు వద్ద పలు కాపు నాయకులు టెంకాయలు కొట్టి నిరసన తెలియ జేయగా శనివారం కాఫీ హోటల్‌లో ఇడ్లీ, పూరీ తదితర టిఫిన్లు అమ్ముతూ నిరసన తెలియ జేసారు. ఈ సందర్భంగా ఇప్పటికైనా చంద్ర బాబు నాయుడు కాపులను బి.సి.లలో కలుపు తారనే హామీని వెంటనే నెరవేర్చాలని, ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని, రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగి స్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం గ్రామాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ (నానాజీ), కార్యదర్శి ఎలుగుబంట్ల సాయిబాబు, చల్లా భూషణం, కొమ్మిశెట్టి తాతారావు, తాకాశి దుర్గ, లంకలపల్లి విజయ్, కోలా వెంకటేశ్వ రరావు, చిన్నం హరినాధబాబు, శివ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాల విద్యోదయ సేవా సంఘం పూజా మహోత్సవాలు

విశాఖపట్నం : కొత్తజాలరుపేటలో శ్రీబాల విద్యోదయ సేవా సంఘం వారు గణపతి నవరాత్రుల సందర్భంగా కె. ముత్తురాజు (సెక్రటరీ) ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలానే ఈ ఏడాదికూడా వినాయకుడ్ని నిర్మించటం ఎంతో సంతోషంగా ఉందని, ఈ నవరాత్రులు పూజా మహోత్సవాలు ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ మహోత్సవాలలో అన్నదాన కార్యక్రమం, నృత్య ప్రదర్శనలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో కమిటీ సభ్యులు ధనరాజ్, మౌళి, అరవింద్, గురనాద్, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత హెూమియో వైద్య శిబిరం

విశాఖపట్నం : ప్రతినెల ఆఖరు ఆదివారం 'స్ఫూర్తి' సేవాసంస్థవారు అందిస్తున్న ఉచిత హెూమియో వైద్య సేవలను అందరూ వినియోగించుకోవాలని సేవాసంస్థవారు కోరడమైనది. ఈ నెల ఆఖరు ఆదివారమైన 27వ తేదీన ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ పెందుర్తి సరిపల్లి గ్రామంలో గల శ్రీసాయి బాలాజీనగర్ లే అవుట్‌లో ఉన్న స్ఫూర్తి సేవాసదన్ భవనంలో ఈ ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించెదరు. ఈ శిబరానికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బి.వి. భాస్కర్ హాజరై రోగులకు వైద్యసలహాలను అందిస్తారు. డాక్టర్ సలహామేరకు స్ఫూర్తి సంస్థవారు రోగులకు ఉచితంగా మందులిస్తారని సంస్థ కార్య నిర్వాహక ధర్మకర్త నీలి జగగీశ్ తెలిపారు.

# పోలింగ్ దృష్ట్యా

## రెండురోజులు మద్యంషాపులు, బార్లు మూసివేత

కాకినాడ : కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా నగరం, నగరానికి 5 కిలోమీటర్ల పరిధిలోని అన్ని మద్యం షాపులు, రెస్టారెంట్ అండ్ బార్లు, క్లబ్బులు, మిలటరీ కాంటీన్లు, కల్లు దుకాణాలను ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీచేశారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరిగే సెప్టెంబర్ 1వ తేదీన కూడా ఈ మూసివేత ఉత్తర్వులు అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

# పెదవాల్తేరు రైతు బజారులో లక్ష్మీ గణపతి హెూమం



విశాఖపట్నం : విశాఖలో పెదవాల్తేరు రైతు బజారు వద్ద నిర్వహిస్తున్న వినాయక మహోత్సవాల్లో భాగంగా లక్ష్మీ గణపతి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్‌లో ఉన్న రైతులు అందరూ కలిసి ఈ హెూమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. నేడు సుమారు 3000 మందికి అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు వినాయక మహోత్సవ కమిటీ తెలియజేసింది. ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి ఎస్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా కోరారు

# ఏదురువాని పాలెంలో వైభవంగా వినాయక చవితి

గాజువాక: అగనంపూడి ఫార్మాసిటీ కాలనీ ఏదరువాని పాలెంలో శ్రీ కృష్ణ యూత్ ఆద్వర్యంలో వినాయక నవ రాత్రి ఉత్సవాలు శుక్రవారం నుండి వైభవంగా ప్రారంభమ య్యాయి. వినాయక నవ రాత్రులలో భాగంగా శనివారం గణనాధుడుకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. స్థానిక భక్తులు వేల సంఖ్యలో పాల్గొ ని తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా నిర్వా హకులు మాట్లాడుతూ గణ పతి నవరాత్రుల ఉత్సవా ల్లో భాగంగా ప్రతీ రోజూ గణనాధు నికి కుంకుమ పూజలు, పుష్పాభిషేకాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. అనేక సాంస్కృ తిక కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. చివర రోజున ఘనంగా నిమజ్జనం కార్య క్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోరసోము నాయుడు, వై.ధర్మారావు, వై. యస్. నాయుడు, వై.గౌరి నాయుడు, వై.వెంకటప్పారావు, కర్రిరమణ, కమిటీ సభ్యులు వై.శ్రీను, యస్.నీలదేవుండు, వై.శ్రీను(కళ్యాణ్), వై. వెంకట ప్పారావు(బిల్లా), కర్రిబంగారు నాయుడు(జనసేన), వై. అప్ప లరాజు, ఎస్.వెంకటేశ్, కె.హరి, వై.అప్పారావు, భక్తులు తది తరులు పాల్గొన్నారు.

# దోచుకోవడం..దాచుకోవడం చంద్రబాబు సూత్రం



- అభివృద్ధి ఇపుడు గుర్తుకు వచ్చిందా..?
- దోపిడి మంత్రా కాకినాడకు ఇన్‌ఛార్జి
- డ్వాక్రా మహిళలకు చంద్రన్న టోకరా
- వైసీపీ ఎంఎల్ఏ ఆర్కే రోజా

కాకినాడ : తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన నాటి నుండి రాజధాని పేరుతో అమరావతి పరిసర ప్రాంత రైతులను బెదిరించడం భూములు లాక్కోవడం బడా కార్పొరేట్ సంస్థలకు అమ్ముకోవడం తప్ప ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిందేమీ లేదని, కేవలం దోచుకోవడం, దాచుకోవడమే చంద్రబాబు సూత్రమని వైసీపీ నగరి ఎంఎల్ఏ ఆర్కే రోజా ఆరోపించారు. శనివారం రోజా కాకినాడలో పలు డివిజన్లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట మార్కెట్ కామేశ్వరీనగర్‌లో రోజా మాట్లాడుతూ అమరావతి భూములు, అగ్రిగోల్డు ఆస్తులను సిఎం చంద్రబాబు భార్య పేరు మీద బదలాయించుకోవడంతో ఈ మూడున్నర ఏళ్ల కాలంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. టిడీపీ అధికారంలోనికి వచ్చి మూడున్నరేళ్లు గడిచినప్పటికీ కాకినాడను అభివృద్ధి చేయలేని ప్రజాప్రతినిధులు ఇపుడు కార్పొరేషన్ ఎన్నికలు రాగానే అభివృద్ధి చేస్తామంటూ బూకటపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటిని గాల్లోకి వదిలి, ఇపుడు మరోసారి కాకినాడ ఓటర్లను మోసం చేయడానికి చూస్తున్నారన్నారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జ్యూయలరీ షాపులపై దాడులు చేసి బెదిరించి వారి వద్ద నుండి సూట్‌కేసులు తీసుకొని ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అటువంటి అవినీతి మంత్రిని కాకినాడకు ఎన్నికల ఇన్‌ఛార్జిగా పంపడం సిగ్గుచేటన్నారు. ఆ అవినీతి సొమ్ములతోనే కాకినాడలో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వైసీపీని స్థాపించిన జగన్మోహన్‌రెడ్డిని కాంగ్రెస్, టిడీపీలు ఎన్ని కష్టాలు పెట్టినా, జైల్లో నెట్టినా మడమతిప్పని నాయకుడు జగన్ అన్నారు. కాకినాడ అభివృద్ధి కోసం అన్ని డివిజన్లలోనూ వైసీపీ అభ్యర్థులను గెలిపించాలనీ, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రోజా కోరారు. ఈ ప్రచారంలో వైసీపీ అభ్యర్థులు బోర అరుణ, రోకళ్ల సత్యనారాయణ(సత్య), వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థి శివప్రసాద్



కాకినాడ : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలల్లో 13వ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఇఎస్ఐ సత్యనారాయణ బలపర్చిన పాలిక శివప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ ఇంటింటికీ వెళ్లి స్వయంగా ఓటర్ల కలుస్తూ విద్యావంతుడినైన తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. టిడీపీ, వైసీపీలు రెండు దొందు దొందేనని, వ్యక్తిత్వం, సేవాతత్పరత ఎవరిక ఉందో ఆలోచించి ఓటు వేయాలన్నారు. పార్టీలు ఇచ్చే డబ్బులకు విలువైన ఓటును తాకట్టు పెట్టవద్దన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం తన గుర్తు టార్చిలైట్‌కే ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని శివప్రసాద్ కోరారు. ఈ ప్రచారంలో డివిజన్ ప్రజలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్-9 జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



ఆలమూరు : సెప్టెంబర్ 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయా లని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్‌సెల్ ఛైర్మన్ ఎమ్.సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం పోలీస్, ఎక్సైజ్‌శాఖ అధికారులు క్రైమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న కేసులు సత్వర పరిష్కారాలకు ఇరువర్గాల కక్షిదారులుకు పలు సూచనలు, సలహాలు యిచ్చి అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అడిష నల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వి.దివ్య, లోక్ అదాలత్ సభ్యులు కె.భీమశంకరం, కె.రాజరత్నం, మండపేట రూరల్ సి.ఐ. కె.లక్ష్మణ రెడ్డి, ఎస్.ఐ. శివప్రసాద్, ఆలమూరు ఎస్.ఐ. పి.దొరరాజు, ఎక్సైజ్ ఎస్.ఐ. వి.రవికుమార్, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పారాలీగల్ వాలంటీర్స్ శిక్షణా తరగతులు : స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శని, ఆదివారములు రెండు రోజులు జరిగే పారా లీగల్ వాలంటీర్స్ శిక్షణా కార్య క్రమాన్ని శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సెల్ ఛైర్మన్ ఎమ్. సుబ్బారావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి రిటైనర్ అడ్వకేట్స్ కె.రాజరత్నం, ఎమ్.మహేశ్వర రావు, కె.సునీల్ కుమార్, కె.ఎస్.కృష్ణబాబు, పారాలీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# సత్తిబాబుకు మధర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డు

యానాం : సామాజిక రంగంలో విశేష సేవలు అందించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటి మరియు కల్చరల్ కమీషన్ ఫిలాట్రోఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డును ఫిషర్‌మేన్ సొసైటీ మాజీ అధ్యక్షులు, రైతు సంఘ మాజీ అధ్యక్షులు, ఉగాది విశిష్ట సేవా పురస్కార అవార్డు గ్రహీత మల్లాడి సత్తిబాబుకు అవార్డును ప్రధానం చేశారు. శనివారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మధర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందించినందుకు గాను 12 మందికి అవార్డులను ఫిలోట్రోఫిక్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పట్టాభిరామ్ కురలపాటి మరియు కమిటీ సభ్యులు ఈ అవార్డును ప్రధానం చేశారు. మధర్ థెరిస్సా దేశంలో చేసిన సేవలను అదర్శంగా తీసుకుని వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నవారికి ప్రతిఏటా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో మల్లాడి సత్తిబాబు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందినందుకుగానే ఈ అవార్డుకు ఎంపికచేసామన్నారు. మరిన్ని సేవలు చేసేవారికి వచ్చే ఏడాది కొత్తవారికి అవార్డు ఇచ్చి సన్మానిస్తామన్నారు.

ఈ సందర్భంగా మధర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డుతోపాటు ప్రశాంసా పత్రం దుశ్శాలవ, పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మినేని శ్రీరామకృష్ణ డాక్టర్ డి. విజయభాస్కర్, గోళ్ళ నారాయణరావు, పి. ప్రసాద్, డాకర్ కత్తిమండ ప్రతాప్, మేదర్ సురేష్‌కుమార్, ఎ. శ్రీనివాసరావు, కె. కాలేశ్వర రావు, డాక్టర్ ఎ రాజా, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల విద్యార్థులను ఆదుకుంటా

## ఎన్ఎస్ఎస్ సలహా సంఘం సభ్యులు మానిక్‌రెడ్డి




కాకినాడ : బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల సమస్యలను తీరుస్తూ అన్ని వేళల అందుబాటులో ఉంటానని ఎన్ఎస్ఎస్ సలహా సంఘం సభ్యులు మానిక్‌రెడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వ పిఆర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రారంభ సమావేశంలో మానిక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మానిక్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన అతిపేద విద్యార్థులు చదువుకుంటున్న కళాశాలలకు అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానన్నారు. అలాగే స్వంత ఖర్చులతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవసరమైన రక్తాన్ని కాకినాడ బ్లడ్‌బ్యాంక్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో సురక్షిత మంచినీరు కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కేశవరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తోటివారికి సేవచేయాలనే దృక్పదాన్ని ఎన్ఎస్ఎస్ యువత కలగు జేస్తుందన్నారు.

మనకోసం మనం జీవించడమే కాకుండా ఇతరులకోసం జీవించడం నేర్పేదే ఎన్ఎస్ఎస్ అని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ సత్యాన్ని గ్రహించి సామాజిక గ్రహించి సామాజిక సేవలో పాల్గొనాలని కళాశాలలో స్వర్ఛభారత్, క్లీన్ అండ్ గ్రీన్ పాటిస్తూ చదువులలో ముందంజలో ఉండాలన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు డా.ఎపిజె విను విద్యార్థినీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యి విజేతలుగా మారాలంటే యువతలో దృఢ సంకల్పం ఉండాలన్నారు. ఆత్మవిశ్వాసంలో ప్రయత్నం చేస్తే ఎంతటి సమున్నత లక్ష్యానైనా చేరుకోవచ్చునని అవకాశాలు అందరికీ సమానంగా ఉంటాయని వాటిని సక్రమంగా అందిపుచ్చుకున్నవారే విజేతలవుతారన్నారు. యువత ఈ విషయాన్ని గ్రహించి ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. నాడీపతి వైద్యులు డా.కృష్ణంరాజు ప్రాచీన నాడీపతి వైద్య ప్రాముఖ్యతను, ఆపరేషన్స్ అవసరం లేకుండానే ఎంతటి దీర్ఘకాలిక రోగాలైనా మానవదేహంలో ఉన్న రెండు లక్షల డబ్బైరెండు వేల నాడులను ఉద్దీపన చేయడం ద్వారా శాస్త్రీయంగా వైద్యం చేయవచ్చునని తన సేవలు కళాశాల పిల్లలు తల్లిదండ్రులకు ఉంటాయని తెలిపారు.

# చిత్రభాను

# అదరగొట్టాడు

## 'అర్జున్ రెడ్డి' రివ్యూ

'అర్జున్ రెడ్డి'.... ఈ మధ్యకాలంలో ఈ సినిమాకు వచ్చినంత హైప్ మరే సినిమాకు రాలేదు. దీనిపై భారీ అంచనాలు ఏర్పడటానికి కారణం టీజర్, ట్రైలర్. వాటి ద్వారా మా సినిమాలో స్టార్లు లేక పోయినా మంచి కంటెంటు ఉందని ప్రేక్షకుల్లో నమ్మకం కలిగించారు. 3 నిమిషాల నివిడితో కట్ చేసిన ట్రైలర్ ద్వారా.... ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెంచారు. ఆ ఇంపాక్ట్ టాలీవుడ్ ప్రేక్షకులపై ఏ రేంజిలో పడిందంటే..... సినిమా రిలీజ్ ముందు రోజు రాత్రి హైదరాబాద్‌లో 60కిపైగా స్పెషల్ షోలు వేస్తే అవన్నీ హౌస్ ఫుల్ అయ్యేంతలా. అసలు అర్జున్ రెడ్డి కాన్సెప్టు ఏమిటి? ఎలాంటి సినిమా? ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించింది అనేది రివ్యూలో చూద్దాం. డాక్టర్ అర్జున్ రెడ్డి(విజయ్ దేవరకొండ) మంగుళూరులోని సెయింట్ మేరీ కాలేజీ ఫైనలియర్ మెడికల్ స్టూడెంట్. టాప్ ఆఫ్ ది క్లాస్, టాపర్ ఆఫ్ ది యూనివర్శిటీ. అయితే యాంగర్ మేనేజ్మెంటులో జీరో. కోపం వస్తే ఆదుపుచేసుకోలేడు. ఓ చిన్న గొడవలో క్షమాపణ చెప్పడం ఇష్టం లేని అర్జున్ రెడ్డి కాలేజీ వదిలి వెళ్లివెళ్లేందుకు సైతం సిద్ధమవుతాడు. అదే సమయంలో ఫస్టియర్లో కొత్తగా జాయినైన ప్రీతి(శాలిని)ని చూసి మనసు పారేసుకుంటారు. కాలేజీ వదిలి వెళ్లాలనే తన నిర?యాన్ని మార్చుకుంటాడు. ఇద్దరి మధ్య లవ్ లివ్ ఇన్ రిలేషన్ షిప్ స్థాయికి వెళ్లిపోతుంది. అర్జున్ రెడ్డి, ప్రీతి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అయితే కులాలు వేరు కావడం వల్ల ప్రీతి తండ్రి నుండి నిరాకరణ ఎదురవుతుంది. ఈ క్రమంలో ప్రీతి తండ్రితో గొడవ పడ్డ అర్జున్ రెడ్డి తాను కావాలో, తండ్రి కావాలో తేల్చుకోవాలని.... 6 గంటల్లోగా ఏదో ఒక నిర?యం తీసుకోవాలని గొడవపడి వచ్చేస్తాడు. తన కోపాన్ని కంట్రోల్ చేసుకోవడానికి మత్తుమందు తీసుకుంటాడు. అయితే అప్పటికే





ఫుల్లుగా మందు కొట్టడంతో రెండు రోజుల పాటు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోతాడు. అపస్మారక స్థితి నుండి బయటపడి అర్జున్ రెడ్డి కళ్లు తెరిచే లోపు ప్రీతికి ఇంట్లోవాళ్లు బలవంతంగా పెళ్లి చేస్తారు. అంతా అయిపోయాక అర్జున్ వెళ్లి గొడవపడినా ఫలితం లేకుండా పోతోంది. పైగా ప్రీతి బంధువుల నుండి తన్నులు తిని వస్తాడు. తన పరువు తీశావనే కోపంతో అర్జున్ రెడ్డిని తండ్రి ఇంటి నుండి గెంటేస్తాడు. ప్రీతి జ్ఞాపకాల నుండి బయట పడలేక తాగుడుకు, డ్రగ్స్‌కు బానిసైపోతాడు, చివరకు పిచ్చోడిలా రోడ్డున పడేస్థాయి వస్తాడు.... ఆ తర్వాత కథ థియేటర్లో చూస్తేనే బావుంటుంది.

## అల్లరి నరేష్

# 'మేడమీద అబ్బాయి' ట్రైలర్



అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం మేడమీద అబ్బాయి. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీమతి నీలిమ సమర్పణలో బొప్పన చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. నిఖిల విమల్ కథానాయిక. జి.ప్రజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈ చిత్రం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 8న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర‌్భంగా నిర్మాత మాట్లాడుతూ కొత్తదనంతో కూడిన కథతో చేస్తున్న విభిన్న చిత్రమిది. నరేష్ కెరీర్‌లో మరో మైలురాయిలా ఈ చిత్రం నిలిచిపోతుందనే నమ్మకం ఉందన్నారు. గమ్యం శంభో శివ శంభో తర్వాత ఆ తరహా సున్నితమైన కథతో నరేష్ చేస్తున్న చిత్రమిది. రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో స్క్రీన్‌ప్లే హైలైట్‌గా వుంటుంది. సహజమైన అంశాలతో థ్రిల్లింగ్ వుంటూనే నరేష్ శైలి వినోదం వుంటుంది. సెప్టెంబర 8వ తేదీన చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్లాన్ చేస్తున్నాం అని తెలిపారు. అవసరాల శ్రీనివాస్, జయప్రకాష్, తులసి, సుధ, సత్యం రాజేష్, మధునందన్, జబర్దస్త్ ఆది, పద్మ జయంతి, రవిప్రకాష్, వెన్నెల రామారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఉన్ని ఎస్ కుమార్, సంగీతం: షాన్ రెహమాన్, ఆర్ట్: రాజీవ్ నాయర్, ఎడిటర్: నందమూరి హరి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎం.ఎస్.కుమార్, సమర్పణ: శ్రీమతి నీలిమ, నిర్మాత: బొప్పన చంద్రశేఖర్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: జి.ప్రజిత్.

# ఎన్టీఆర్ "జై లవకుశ" లుక్



ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న 'జై లవ కుశ' చిత్రంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. బాబీ దర్శకత్వం వహస్తున్నఈ చిత్రాన్ని ఎన్టీఆర్ సోదరుడు కళ్యాణ్ రామ్ నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో ఎన్టీఆర్ మూడు విభిన్నమైన పాత్రలు పోషిస్తున్నారు. జై, లవ, కుశ మూడు పాత్రల్లో నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన 'జై' టీజర్ కు అదుతేమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా లవ కుమార్ క్యారెక్టర్ పరిచయం చేస్తూ టీజర్ రిలీజ్ చేశారు. ఆ ఆనందం నుంచి పూర్తిగా తేరుకోకముందే వినాయక చవితి సందర‌్భంగా ఎన్టీఆర్ అప్‌కమింగ్ మూవీ 'జైలవకుశ' నుండి గురువారం 'లవకుమార్' టీజర్ విడుదల చేసి అభిమానులకు పండుగ గిఫ్ట్ ఇచ్చిన ఎన్టీఆర్.. తాజాగా 'కుశ'ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బాబీ డైరెక్షన్‌లో వస్తున్న 'జై లవకుశ' మూవీలో ఎన్టీఆర్ 'జై, లవకుమార్, కుశ'లుగా త్రిపాత్రాభినయం చేస్తుండగా ఇప్పటికే 'జై, లవ, ఫస్ట్‌లుక్ టీజర్‌లు రిలీజ్ చేయగా వినాయక చవితినాడు 'కుశ' ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసి ఫ్యాన్స్‌లో జోష్ నింపాడు ఎన్టీఆర్. ఈ లుక్ లో ఎన్టీఆర్ డిఫరెంట్ హెయిర్ స్టైల్ తో ట్రెండీగా కనిపిస్తున్నాడు. ఈ నెలాఖరున కుశ టీజర్ ను కూడా రిలీజ్ చేసి సెప్టెంబర్ 3న అభిమానుల సమక్షంలో ఆడియో రిలీజ్ ను ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను సెప్టెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు. కళ్యాణ్ రామ్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రాశీఖన్నా, నివేదా థామస్ లు హీరోయిన్లు గా నటిస్తున్నారు.








# న్యూడ్ సీన్ ఇలియానా ఐడియా



సౌత్ సినీ పరిశ్రమకు గుడ్ బై చెప్పి బాలీవుడ్లో సెటిలైన హీరోయిన్ ఇలియానా.... అక్కడ పెద్ద స్టార్ అయ్యేందుకు చాలా కష్టపడుతోంది. కొన్ని విషయాల్లో తానే స్వయంగా చొరవ తీసుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఇలియానా త్వరలో 'బాద్‌షాహెూ' అనే బాలీవుడ్ సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో ఆమె అజయ్ దేవగన్ ప్రియురాలిగా, రాయల్ లేడీ పాత్రలో కనిపించబోతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆమె ఈ చిత్రంలో కొన్ని బోల్డ్ సీన్లు చేసింది. సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన ఓ సాంగులో ఇలియానా జాకెట్ విప్పేసి న్యూడ్‌గా కనిపించింది. ఎన్నడూ లేని విధంగా ఇలియానా ఇంత బోల్డ్‌గా నటించడం హాట్ టాపిక్ అయింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఇలియాన ఈ సీన్ గురించి మాట్లాడారు. ఆ పాట చివర్లో జాకెట్ విప్పేసి న్యూడ్‌గా కనిపించాలనే ఐడియా తనదే అని, దర్శకుడికి కూడా నేను చెప్పింది నచ్చడంతో ఓకే చెప్పాడని ఇలియానా తెలిపారు. సెట్లో ఆ సీన్ అయిపోగానే..... వేరొకరు నాకు వేసుకోవడానికి బట్టలు తెచ్చి ఇచ్చే వరకు అతడే నాకు కవచంలా ఉన్నారు. అజయ్ ఒక జంటిల్‌మెన్, అందుకే అతడితో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ సీన్ చేయగలిగాను అని ఇలియానా..... ఈ విషయాలన్నీ చాలా బోల్డ్‌గా చెప్పేసింది.

# సరి లేరు.. నీకెవ్వరూ.. ఓ ధోనీ..



న్యూఢిల్లీ: జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు, ఓటమి దిశగా వెళ్తున్న సమయంలో తీవ్ర ఒత్తిడిని జయించి తనదైన శైలిలో ప్రశాంతంగా ఆడి జట్టుకు మంచి ముగింపు అందించడం ధోనీకి అలవాటు. అందుకే అభిమానులు అతడని బెస్ట్ ఫినిషర్ అంటారు. అడపాదడపా మ్యాచ్‌ల్లో తప్ప అత్యధిక మ్యాచ్‌లో జట్టుకు మహీ వూహించని విజయాలు అందించాడు కూడా. గురువారం అతడి ఆటతీరే ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం బ్యాట్స్‌మన్, కీపర్‌గా రాణిస్తున్న అతడు పలు మైలురాళ్లను అధిగమిస్తూ.. నూతన రికార్డులను తన పేరిట లిఖించుకుంటున్నాడు.

1. వికెట్ల వెనుక అత్యంత అప్రమత్తంగా ఉండే ధోనీ స్టంపుల్లో సరికొత్త రికార్డును అందుకోబోతున్నాడు. గురువారం శ్రీలంకతో జరిగిన వన్డేలో ఆతిథ్య బ్యాట్స్‌మన్ గుణతిలకను స్టంప్ చేయడం ద్వారా లంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కర పేరిట ఉన్న (99 స్టంపులు) రికార్డును ధోనీ సమం చేశాడు. మరొక స్టంప్ చేస్తే అత్యధిక స్టంపింగ్ రికార్డు మహీకే దక్కుతుంది.

2. పల్లెకెలె స్టేడియంలో 45 పరుగులతో రాణించి నాటౌట్‌గా నిలిచాడు ధోనీ. దీంతో అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక సార్లు (120) అజేయుడిగా నిలిచిన తొలి క్రికెటర్‌గా కూడా ఘనత సాధించాడు. అతని కంటే ముందు శ్రీలంక మాజీ క్రికెటర్ మురళీధరన్ (119)ను తాజాగా ధోనీ అధిగమించాడు.

3. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించిన భువనేశ్వర్, ధోనీ జోడీ 8వ వికెట్‌కు అబేధ్య శతక భాగస్వామ్యంతో ఆకట్టుకుంది. వన్డేల్లో శ్రీలంకతో 8వ వికెట్‌కు ఇదే అత్యధిక భాగస్వామ్యం. 2014 నవంబర్‌లో విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్ జోడీ 57 పరుగుల భాగస్వామ్యంతో మెరిసింది.

4. విజయవంతమైన ఛేదనల్లో అజేయంగా నిలిచిన రికార్డు సైతం ధోనీ పేరిటే ఉంది. అతడు 39 ఇన్నింగ్స్‌ల్లో నాటౌట్‌గా నిలిచాడు. అతని తర్వాత జాంటీ రోడ్స్ 33, రికీ పాంటింగ్ 31, అజారుద్దీన్/కలీస్ 30 స్థానాల్లో ఉన్నారు.

# ఎన్టీఆర్ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు సంబంధించి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గృహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వారం రోజుల్లో జరిగిన గృహ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. అధికారులు వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేయాలని, గ్రామీణ గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్ధేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ నెలాఖరు నాటికి సాధించాలన్నారు. గృహ నిర్మాణాల పనుల పురోగతిపై సమావేశాలు నిర్వహిం చేటప్పుడు సంబంధిత నియోజకవర్గ శాసనసభ్యుల దృష్టిలో పెట్టాలన్నారు. జివియంసి పరిధిలో గల పెందుర్తి, అనకాపల్లి, గాజువాక, ఉత్తర, పశ్చిమ, దక్షిణ, భీమిలి నియోజకవర్గ పరిధిలో గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేయాల్సిందిగా యూసిడి పిడి శ్రీనివాసన్‌ను ఆదేశించారు. హుదూద్ గృహ నిర్మాణాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి ఎంజిఎస్.ప్రసాద్, ఏపి టిడ్‌కో యస్ఇసిహెచ్.కుమార్, హౌసింగ్ ఇఇ రవిశంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గీతం లో మదర్ థెరిస్సాకు

# ఘన నివాళి



విశాఖపట్నం: గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 107వ జయంతిని శనివారం తేది: ఘనంగా నిర్వహించింది. ఆసుపత్రి ఆవరణలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధరప్రసాద్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులను, సిబ్బందిని ఉద్ధేశించి ఆయన ప్రసంగిస్తూ మానవతా దృక్పథంతో మదర్‌థెరిస్సా చేసిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా సమాజానాకి సేవా మార్గాన్ని నిర్ధేశించటంతో పాటు కోట్లాది మందికి ఆదర్శమూర్తిగా నిలిచారని కొనియాడారు. వైద్య రంగంలోకి ప్రవేశించే వారికి సామాజిక బాధ్యత, మదర్ థెరిస్సా చూపిన సేవ దృక్పథం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల సీనియర్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొని మదర్ థెరిస్సా కు నివాళులర్పించారు.

# సెమీస్‌లో సైనా ఓటమి



గ్లాస్గో: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్స్ వుమెన్స్ సింగిల్స్‌లో భారత షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. తన ప్రత్యర్థి జపాన్ షట్లర్ నొజోవా ఒకుహర చేతిలో ఓటమి పాలైంది. ఎన్నో ఆశల మధ్య సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా.. చివరికి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. తొలి గేమ్‌లో దూకుడు ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకున్న సైనా.. ఆ తర్వాత వరుస గేముల్లో ఓటమి పాలైంది. తొలి గేమ్‌లో 21-12తో విజయం సాధించిన సైనా ఆ తర్వాత 17-21, 10-21తో వరుస గేముల్లో ఓటమి పాలైంది.

తొలుత రెండో గేమ్ ఉత్కంఠగా సాగింది. ఇద్దరి మధ్యా ఒకానొక సమయంలో పాయింట్లు సమానమైనప్పటికీ చివరికి ఒకుహరనే పై చేయిగా నిలిచి 21-17 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక మూడో గేమ్‌లో ఒకుహర మొదటి నుంచీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. దాంతో సైనా 20-10 పాయింట్ల తేడాతో ప్రత్యర్థి చేతిలో సైనా ఓటమి పాలైంది.

శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో స్కాట్లాండ్ క్రీడాకారిణి గిల్‌మార్‌పై విజయం సాధించి సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా.. చివరికి సెమీస్‌లో ఓటమి పాలై కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధం : పొన్నాల



హైదరాబాద్: ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వం చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాష్ట్రంలో నిరంకుశ, ఆటవిక పాలన సాగుతోందని విమర్శించారు. కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ కాస్తా తెరాస బహిరంగ సభలుగా మారాయని విమర్శించారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.

కేసీఆర్, హరీశ్‌రావు మరెవరొచ్చినా తాను చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు. ప్రాజెక్టులకు ప్రజలు, కాంగ్రెస్ వ్యతిరేకం కాదన్నారు. ప్రజలను ముంచే ప్రాజెక్టులయితే.. ఇష్టానుసారం చేస్తామంటే తాము వూరుకునేది లేదని పేర్కొన్నారు. నిర్బంధంగా ప్రాజెక్టులు నిర్మిస్తామంటే ప్రజలు తిరగబడతారని చెప్పారు. ప్రతి రైతునూ ఒప్పించి గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు నిర్మించిందని గుర్తుచేశారు. ఫామ్ హౌజ్, ప్రగతిభవన్‌కు పిలిపించుకుని నేతలతో సీఎం డబ్బా కొట్టించుకుంటున్నారని విమర్శించారు.

# 'చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి'

## కాకినాడ ప్రచారంలో ఎమ్మెల్యే రోజా



కాకినాడ: ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలుచేయని చంద్రబాబుకు ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని కాకినాడ ఓటర్లకు వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా పిలుపునిచ్చారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 31, 32వ డివిజన్లలో శనివారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు పాలన తీరుపై నిప్పులు చెరిగారు. బుద్ధిలేని కుమారునికి మంత్రి పదవి ఇప్పించుకున్న చంద్రబాబు.. లక్షలాది యువతలో ఏ ఒక్కరికీ ఉద్యోగం కల్పించలేదని విమర్శించారు. తమ ఓటు ద్వారా బాబుకు బుద్ధి చెప్పాలని ఆమె సూచించారు.

# 28న విజయవాడలో ఓబీసీ సదస్సు

అనంతపురం: విజయవాడలో ఈనెల 28న జరగనున్న ఓబీసీ సదస్సును విజయవంతం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి కోరారు. అరవిందనగర్‌లోని భాజపా జిల్లా కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు సదస్సుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్యామసుందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో పోటీచేస్తున్న

# భాజపా అభ్యర్ధుల విజయం ఖాయం

## విశాఖ నగర భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి



కాకినాడ: కాకినాడలో జరగనున్న మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో భాజపా తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు ఖాయమని విశాఖ నగర భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమకుమారి స్పష్టం చేసారు. శనివారం కాకినాడలో జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం విశాఖ నగరం నుంచి ప్రచారం నిమిత్తం కాకినాడ మునిసిపల్ వార్డులలో కలియ తిరుగుతూ భాజపా గెలుపునకు కార్యకర్తలందరూ కృషి చేయాలని విస్తృత ప్రచారం చేశారు. భారతదేశ అభివృద్ధికి మోదీ చేస్తున్న కృషి, వారు ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరిస్తూ మోదీ పాలనలో భారత దేశం సాధిస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. నగర భాజపా మహిళా మోర్చా ఆద్వర్యంలో కాకినాడలోని పలువార్డులలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న 9వ వార్డు అభ్యర్ధి మాల కొండయ్య గెలుపును కోరుతూ ప్రచారం చేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని భాజపా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం భాజాపా అభ్యర్ధి గెలుపుకు దోహద పడతాయని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోది అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. ఇంటింట ప్రచారంలో ఓటర్లు తమ అభ్యర్థికి పెద్ద మెజార్టీ చేకూర్చేందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తప్పక తమ అభ్యర్దులు గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర భాజపా మహిళా మోర్చా ప్రతినిధులు, విశాఖ నగర నాయకులు శివాజీ రాజా బహద్దూర్, కొప్పల బద్రి, మహిళనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్ మరమ్మత్తు వలన

# ఆది, సోమవారాల్లో నీటి సరఫరాకు అంతరాయం

## వాటర్ సప్లయి ఇ.ఇ బి.కేశవరెడ్డి

విశాఖపట్నం : జోన్-4 లోగల బ్లాక్ -24-18-22-10-10ఎ-15 బ్లాకులకు చెందిన ప్రాంతాలలో ఆగష్టు 28 సోమవారం 10 గంటలనుండి 29 మంగళవారం సాయంత్రం 8 గంటల వరకు త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ బి.కేశవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైవాడ మంచినీటిపథకం, ఊర్వశి జంక్షన్ నుండి 4వ పట్టణ పోలీసు స్టేషన్ ఎదురు వరకు వచ్చే ప్రధాన మంచినీటిసరఫరా చేయు 800 వ్యాసం గల గ్రావిటీ పైపులైను మరమ్మత్తులకు గురైనట్లు వివరించారు. సదరు మరమ్మత్తులు నిర్వహించుటకు జివియంసి కమిషనర్ ఉత్తర్వుల మేరకు 28వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 29వ తేది మంగళవారం రాత్రి 8 గంటల వరకు జోన్ 4 లోని బ్లాక్ 24 ప్రాంతాలు ఎన్.యస్.టి.ఎల్ ఏరియా, బుచ్చిరాజుపాలెం, ఎన్.ఏ.డి కొత్తరోడ్డు, గోపాలపట్నం ప్రాంతాలు, బ్లాక్ 18 మరియు 22 కు చెందిన ప్రాంతాలు మాధవధార, మురళీనగర్, మర్రిపాలెం మరియు కంచరపాలెం ప్రాంతాలు, బ్లాక్ 10ఏ కు చెందిన సీతమ్మధార పంపుహౌస్ పరిధిలోని పి అండ్ టి కాలనీ , డాక్టర్స్ కాలనీ, హెచ్.బి.కాలనీ మొదలైన ప్రాంతాలు, బ్లాక్ 15 కు చెందిన కప్పరాడ, రాంజీ ఎస్టేట్, ఏ.యస్.ఆర్ నగర్, కంచరపాలెం మెట్ట, నేషనల్ హైవే ఇరుప్రక్కల ప్రాంతాలుకు రిజర్వాయర్ల ద్వారా నీటిసరఫరా చేయుటలో అంతరాయము కలుగునని పేర్కొన్నారు. నీటి సరఫరాకు అంతరాయం కలిగిన ప్రాంతాలలో మంచినీటిటాంకర్లు ద్వారా త్రాగునీరు సరఫరా చేయుటకు ఏర్పాటు చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

కావున గ్రావిటీ పైపులైన్ మరమ్మత్తు వలన ప్రజలకు సరఫరాచేసే త్రాగునీటికి కలిగే అసౌకర్యానికి చింతిస్తూ, జివియంసికి ప్రజలు సహకరించవలసినదిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# పతకాలు ఖాయం..

## సైనా, సింధు దూకుడు

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్‌లో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, సైనా నెహ్వాల్ దూసుకుపోతున్నారు.

వార్త 8 లో..

